Visit us @ www.sooryasena.com

RNI.No.: TELTEL/2023/85598

# సూర్యసేన

మా అక్షరం ప్రజల మార్పు కోసం

తెలుగు దిన పత్రిక

Published from: Nalgonda - Hyderabad - Warangal - Khammam - Karimnagar - Mahabubnagar - Vijayawada - Guntur - Kurnool

ఆదివారం SUNDAY || 30.11.2025 || నల్గొండ NALGONDA || సంపుటి (Volume): 3 సంచిక (Issue) : 102 || పేజీలు (Pages) : 8 వెల (Rs.) : 2/- || ఎడిటర్: పాల్వాయి జానయ్య Editor: Palvai Janaiah




# గనుల వద్దే థరల్



హైదరాబాద్, నవంబర్, 29 (సూర్యసేన ప్రతినిధి): బొగ్గు గనుల వద్దనే థర్మల్ పవర్ పాజెక్ట్ కట్టా లని ప్రజా ప్రభుత్వం భావిస్తున్నదని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశా రు. యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ సమీపంలో బొగ్గు గనులు లేవని వందల కి లోమీటర్ల నుంచి బొగ్గు తీసుకురావాల్సి వస్తుందని ఇది అదనపు వ్యయం అని ఆ యన స్పష్టం చేశారు. ఎటిపిసి, జెన్‌కోలో ఎవరు తక్కువ ధరకు నిర్మిస్తే వారికే పనులు అప్పగిస్తామని తెలియజేశారు. బిఆర్ఎస్ నేతలు చెబుతున్నట్లుగా రూ. 50 వేల కోట్ల కుంభకోణం లేదని రాజకీయ ఉ నికిని కోల్పోతామన్న భయంతోనే ఈ ఆరోపణల దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రాన్ని 2047 నా టి కి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని తెలియజేశారు. అందుకు అసరమైన ఖచ్చితమైన ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని చెప్పారు.

2వ పేజీ లో...

# 'ఐబొమ్మ' అసలు గుట్టు బయటపెట్టిన రవి

హైదరాబాద్, నవంబర్, 29 (సూర్యసేన ప్రతినిధి): సినిమాల పైరసీ కేసులో 'ఐబొమ్మ' నిర్వహకుడు ఇమండి రవి రెండో విడత కస్టడీ పూర్తయింది. ఈ విచారణలో ఐ బొమ్మ పూర్తి పేరు 'ఇంటర్నెంట్ బోమ్మ' అని నిందితుడు వెల్లడించాడు. విశాఖలో సినిమాను బొమ్మగా పిలిచేవాళ్లమని చెప్పాడు. మరో వెబ్‌సైట్‌కు బలపం అని పేరు పెట్టాలని అనుకున్నట్లు తెలిపాడు. డొమైన్‌లో సాంకేతిక సమస్యతో 'ఎల్' అక్షరం తీసి 'బప్పం' మార్చినట్లు వెల్లడించాడు. విచారణలో భాగంగా పోలీసులు అతడిని 3 రోజుల పాటు ప్రశ్నించి.. కీలక సమాచారం సేకరించారు. పైరసీ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ గురించి పోలీసులకు రవి వివరించాడు. తాను అప్‌లోడ్ చేసిన సినిమాల్నీ టెలిగ్రామ్ నుంచి తీసుకున్నవేనని చెప్పాడు. అనంతరం నిందితుడిని పోలీసులు కోర్టులో హాజరుపరిచారు.




## బీఆర్ఎస్ పాలనలో రూ.1500 కోట్ల అభయహస్తం నిధులు గోల్‌మాల్: మంత్రి సీతక్క

హైదరాబాద్, నవంబర్, 29 (సూర్యసేన ప్రతినిధి): గత బీఆర్ఎస్ పాలనలో ఆడబిడ్డల పొదుపు అయిన రూ.1500 కోట్ల అభయహస్తం నిధులను, రూ.3 వేల కోట్ల వడ్డీలను కూడా బీఆర్ఎస్ పాలకులు దోచుకున్నారని మంత్రి సీతక్క ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్లు 4.5 లక్షలు మంజూరు చేయడం, 74 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడం, లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు జారీ చేయడం,



నాణ్యమైన ఇందిరమ్మ చీరలు పంపిణీ, ఏకకాలంలో రెండు లక్షల పంట రుణమాఫీ, సన్నబియ్యం పంపిణీ, సన్న వరిబియ్యం బోనస్ వంటి ఎన్నో కార్యక్రమాలు తమ ప్రభుత్వం చేపట్టిందని వివరించారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం స్థానిక ఎన్నికలను రెండేళ్లు వాయిదా వేయాల్సి వచ్చిందని అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.3 వేల కోట్లు ఆలస్యం అవుతున్నాయని తెలిపారు. 2026 మార్చి 31 నాటికి ఆర్థిక సంఘం గడువు ముగియనున్న నేపథ్యంలో ఇప్పటికైనా ఎన్నికలు జరపకపోతే రాష్ట్రానికి నష్టం తప్పదని ఆందోళన వ్యక్తం చేశారు. రిజర్వేషన్ పెంపునకు అవసరమైన అన్ని ప్రక్రియలు పూర్తయ్యాయని, కానీ బీజేపీ-, బీఆర్ఎస్ కలిసి కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. కులగణనలో బీఆర్ఎస్ పెద్దలు పాల్గొనకపోవడమే దీనికి నిదర్శనమని చెప్పారు. రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పే బీజేపీ నాయకులు, బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం దొంగ దీక్షలు చేయడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.

## పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో 10 కీలక బిల్లులు...

# డిసెంబర్ 1 నుంచి ప్రారంభం

న్యూఢిల్లీ, నవంబర్, 29 (సూర్యసేన ప్రతినిధి): పార్లమెంటు శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 19వ తేదీ వరకూ ఈ సమావేశాలు జరుగుతాయి. సమావేశాలకు ముందు సంప్రదాయంగా నిర్వహించే అఖిలపక్ష సమావేశాన్ని ఆదివారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ అఖిలపక్ష సమావేశం జరుగనుంది. పార్లమెంటు సమావేశాలు సజావుగా జరిగేలా సహకరించాలని కేంద్రం కోరనుంది. సోమవారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో కీలకమైన పౌర అణు ఇంధన రంగంలో ప్రైవేటు రంగానికి ఆహ్వానం పలికేందుకు ఉద్దేశించిన 'ది ఆటమిక్ ఎనర్జీ బిల్లు-2025'తో సహా 10 కీలక బిల్లులు సభ ముందుకు రానున్నాయి.

2వ పేజీ లో...



## కెసిఆర్ తెలంగాణ సాధించకుంటే..

# కాంగ్రెసోళ్లకు పదవులెక్కడివి?:హరీశ్‌రావు



హైదరాబాద్, నవంబర్, 29 (సూర్యసేన ప్రతినిధి): కెసిఆర్ తెలంగాణ సాధించకుంటే.. కాంగ్రెసోళ్లకు పదవులెక్కడివి? అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎంఎల్ఎ తన్నీరు హరీశ్‌రావు ప్రశ్నించారు. పార్టీ శనివారం చేపట్టిన దీక్ష దివస్ సందర్భంగా జిల్లా కేంద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కెసిఆర్ లేకుంటే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం లేదన్నారు. కెసిఆర్ సాధించిన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ వాళ్లు పెద్ద పెద్ద పదవులు అనుభవిస్తున్నారని అన్నారు. నవంబర్ 29 తోనే డిసెంబర్ 9న తెలంగాణ ప్రకటన వచ్చిందన్నారు. కెసిఆర్ ఆమరణ దీక్ష చేపట్టిన సమయంలో ఆయన ఆరోగ్యానికి హాని ఉందని డాక్టర్లు చెప్పినప్పటికీ కెసిఆర్ దీక్ష విరమించలేదన్నారు. తన ప్రాణాన్ని సైతం లెక్కించకుండా కెసిఆర్ తెలంగాణ సాధిస్తే కొంతమంది సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఉ ద్యమాన్ని చూసి భయపడి కాంగ్రెస్ తెలంగాణను ఇచ్చిందన్నారు. తెలంగాణను కోటి ఎకరాల మాగానిగా మార్చిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. కృష్ణానది జలాల పంపకంపై ఢిల్లీలో ట్రిబ్యునల్ ముందు ఆంధ్ర రాష్ట్రానికి చెందిన న్యాయవాదులు, ఇంజనీర్లు తెలంగాణ ఉద్యమాన్ని కించపరిచే విధంగా వాదనలు వినిపిస్తున్నా తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఎందుకు మౌనం వహించారని ప్రశ్నించారు.

2వ పేజీ లో...

## బాబు సర్కార్ కీలక నిర్ణయం..

# ఏపీకి కొత్త సీఎస్



అమరావతి, నవంబర్, 29 (సూర్యసేన ప్రతినిధి): ఏపీ నూతన సీఎస్‌గా జి.సాయిప్రసాద్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. 2026 మార్చి ఒకటో తేదీ నుంచి సాయిప్రసాద్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు సాధారణ పరిపాలనా శాఖ పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత సీఎస్ కె. విజయానంద్ పదవీకాలాన్ని మరో మూడు నెలలు (మార్చి 28, 2026) పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది ఏపీ సర్కార్. ఈ మేరకు జీవో నంబర్ 2230ను విడుదల చేసింది ప్రభుత్వం. మరోవైపు.. పదిమంది డిప్యూటీ కలెక్టర్‌లకు పోస్టింగ్‌లు ఇస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు జీవో ఆర్టీ నెంబర్ 2228 జారీ చేశారు సీఎస్ విజయానంద్.

# ఇందిరమ్మ చీరల పంపిణీకి తాత్కాలిక బ్రేక్

హైదరాబాద్, నవంబర్, 29 (సూర్యసేన ప్రతినిధి): రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో పంపిణీ జరుగుతున్న ఇందిరమ్మ చీరల పంపిణీకి తాత్కాలికంగా బ్రేక్ పడింది. పంచాయతీ ఎన్నికల కోడ్ కారణంగా చీరల పంపిణీని నిలిపి వేస్తున్నామని, ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత పంపిణీ పునః ప్రారంభం అవుతుందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ శనివారం స్పష్టం చేసింది. కాగా ఇప్పటి వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ దిగ్విజయంగా జరిగిందని తెలిపింది.

2వ పేజీ లో...



# టెట్‌కు 2,26,956 దరఖాస్తులు

హైదరాబాద్, నవంబర్, 29 (సూర్యసేన ప్రతినిధి): తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టిజి టెట్) -2025 దరఖాస్తు గడువు శనివారం అర్ధరాత్రి ముగిసింది. సాయంత్రం 6 గంటల వరకు 2,26,956 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. పేపర్ 1కు 81,921 మంది దరఖాస్తు చేసుకోగా, పేపర్ 2కు 1,45,035 మంది దరఖాస్తులు సమర్పించారు. ఈసారి టెట్‌కు 70,851 మంది ఇన్ సర్వీస్ టీచర్లు దరఖాస్తు చేసుకోగా, అందులో పేపర్ 1కు 26,788 మంది, పేపర్ 2కు 1,00,972 మంది దరఖాస్తు చేసుకున్నారు. శనివారం అర్ధరాత్రి వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండటంతో దరఖాస్తుల సంఖ్య స్వల్పంగా పెరిగే అవకాశం ఉంది. 2026 జనవరి 3 నుంచి 31వ తేదీ మధ్య ఆన్‌లైన్ పరీక్షలను నిర్వహించనున్నారు. డిసెంబర్ 1 వరకు అభ్యర్థులు తమ దరఖాస్తులు సవరించుకునేందుకు అవకాశ ఉంది.



# వచ్చే ఏడాదికి కోచ్ ఫ్యాక్టరీ రెడీ

వరంగల్, నవంబర్, 29 (సూర్యసేన ప్రతినిధి): ములుగు జిల్లాలోని మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ హోదా ఇవ్వలేమని, జాతరలకు జాతీయ హోదా అంటూ ప్రత్యేకమేమీ ఉండదని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. కాజీపేటలోని రైల్వే తయారీ యూనిట్‌ను ఆయన శనివారం పరిశీలించారు. రైల్వే తయారీ యూనిట్‌లో జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల పురోగతిని ఆయన సమీక్షించారు. నిర్మాణ స్థలంలో భద్రతా అంశాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నం సాకారమవుతోందని అన్నారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులు 75% వరకు పూర్తయ్యాయని, వచ్చే సంవత్సరం వరకు పనులు పూర్తి చేసి కోచ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం చేసి దేశానికి అంకితం చేయనున్నట్లు తెలిపారు.

2వ పేజీ లో...



# పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో 10 కీలక బిల్లులు...
## డిసెంబర్ 1 నుంచి ప్రారంభం

**1వ పేజీ తరువాయి**
పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న కీలకమైన బిల్లులలో 'ది ఆటకమిక్ ఎనర్జీ బిల్లు–2025'తో పాటు సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు (ఎస్ఎంసి)–2025, జాతీయ రహదారుల (సవరణ) బిల్లు, అర్బిట్రేషన్, కాన్సిలియేషన్ (సవరణ) బిల్లు, ఇన్సూరెన్స్ చట్ట (సవరణ) బిల్లు, ఇన్సాల్వెన్సీ, దివాలా కోడ్ (సవరణ) బిల్లు, కార్పొరేట్ చట్ట (సవరణ) బిల్లు, ది హైయర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లు–2025, ది మణిపూర్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (సవరణ) బిల్లు–2025, జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు–2025 ఉండనున్నాయి.
సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా చట్టం–1992, డిపాజిటరీస్ చట్టం–1996, సెక్యూరిటీస్ కాంట్రాక్ట్స్ (నియంత్రణ) చట్టం–1956లను విలీనం చేసేందుకు 'సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు–2025'ను కేంద్రం తీసుకువస్తోంది. జాతీయ రహదారుల విస్తరణ, పొడిగింపుకోసం అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగంగా, అత్యంత పారదర్శకంగా జరిగేందుకు వీలుగా నేషనల్ హైవేస్ (సవరణ) బిల్లును తెస్తోంది. చేయని తప్పులకు కంపెనీ డైరెక్టర్లు బాధ్యులు అవుతున్నందున అవాంఛనీయ దర్యాప్తు, విచారణల నుంచి రక్షణ కల్పించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఆర్బిట్రేషన్, కాన్సిలేయేషన్ చట్ట సవరణ బిల్లును పార్లమెంటులో కేంద్రం ప్రవేశపెట్టనుంది. దీనిపై సూచనల కోసం కమిటీకి సిఫారసు చేసే అవకాశం ఉంది. కాగా, ది హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లుతో ఏకీకృత ఉన్నత విద్యా కమిషన్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం కొత్త బిల్లు తీసుకురానుంది. కాగా, చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంతాన్ని రాజ్యాంగంలోని 240వ అధికరణ పరిధిలోకి తెచ్చే బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడతారని అనుకున్నప్పటికీ అలాంటి ఆలోచన ఏదీ లేదని ఇటీవల కేంద్రం ప్రకటించింది.
కాగా, ఈసారి పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పలు అంశాలను లేవనెత్తేందుకు విపక్షాలు కసరత్తు చేస్తున్నాయి. ప్రధానంగా ఎస్ఐఆర్ ఓటర్ల సవరణ జాబితా, అదానీ అంశం, ఢిల్లీ పొల్యూషన్ వంటి అంశాలను లేవనెత్తే అవకాశాలున్నాయి.

# కెసిఆర్ తెలంగాణ సాధించకుంటే..
## కాంగ్రెసోళ్లకు పదవులెక్కడివి?:హరీశ్‌రావు

**1వ పేజీ తరువాయి**
రాజకీయం కోసమే తెలంగాణ ఉద్యమం జరిగిందని తప్పు, నీళ్ల నిధుల కోసం కాదని ఆంధ్రులు వాదనలు వినిపించడం సిగ్గుచేటు అని అన్నారు. వెంటనే రేవంత్ రెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి తమ వాదనలు గట్టిగా వినిపించాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ తెలంగాణ సాధించి నీళ్ల కోసం ట్రిబ్యునల్ తెస్తే రేవంత్ రెడ్డి సర్కార్‌కు ఆ హక్కు తెచ్చుకునే తెలివి లేదన్నారు. రేవంత్‌రెడ్డి తెలంగాణ కోసం ఉద్యమం చేయలేదు కాబట్టి ఉద్యమకారుల విలువలు ఆయనకు తెలియదని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమ ద్రోహి రేవంత్ రెడ్డికి కోదండరాం దగ్గరయ్యారని అన్నారు. గ్లోబల్ సమ్మిట్ పెట్టి భూములను అమ్ముకునేందుకు ముఖ్యమంత్రి కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఉన్నంతకాలం కెసిఆర్ చరిత్ర నిలిచిపోతుందన్నారు. మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ రాసిన ఆత్మకథ పుస్తకంలో ఒక పేజీ మొత్తం కెసిఆర్ గొప్పతనం గురించి చాలా చక్కగా రాశారాని గుర్తు చేశారు. పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ మూర?త్వంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు. అంతకుముందు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి, అమరుల స్థూపానికి పూలమాలసి నివాళులర్పించారు. అనంతరం దివంగత కవి అందెశ్రీ మృతి పట్ల సంతాపాన్ని ప్రకటించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఉద్యమకారులను హరీశ్‌రావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, పార్టీ నాయకులు వంటేరు ప్రతాప్‌రెడ్డి, వేలేటి రాధాకృష్ణ శర్మ, కడవెరుగు రాజనర్సు, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, కొండం సంపత్ రెడ్డి, పాల సాయిరాం, పూజల వెంకటేశ్వరరావు, బూర విజయ మల్లేశం,మారెడ్డి రవీందర్ రెడ్డి, ముత్యాల కనకయ్య,జంగిటి కనకరాజు, ఎడ్ల అరవింద్ రెడ్డి, మల్లికార్జున్, మెరుగు మహేష్, నందాదేవి, బాబు జానీ, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీకి తాత్కాలిక బ్రేక్

**1వ పేజీ తరువాయి**
ఈ నెల 19 నుంచి 25 వరకు కేవలం వారం రోజుల్లోనే 43,32,828 ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసినట్లు వెల్లడించింది. సెర్ప్‌లో 46 లక్షల 22 వేల 98 మంది మహిళా సభ్యులకు ఈ చీరల పంపిణీ పూర్తి చేసి కోటి మందికి చీరల పంపిణీ చేయాలన్న లక్షంలో 77.89 శాతం మంది సభ్యులకు చీరల పంపిణీ పూర్తి చేసినట్లు స్పష్టం చేసింది. ఇదిలావుండగా స్వయం సహాయక సంఘాలు (ఎస్ హెచ్ జి)లో సభ్యులు కానీ మహిళలకు కూడా చీరల పంపిణీ నిర్వహించినట్లు తెలిపారు. వారికి వెంటనే సభ్యత్వం ఇచ్చి, మహిళలకు చీరలు అందజేసినట్లు స్పష్టం చేసింది. సుమారు రెండు లక్షల వరకు మహిళలకు ఎస్ హెచ్ జి నూతన సభ్యత్వం ఇచ్చి చీరలను అధికారులు పంపిణీ చేశారని పిఆర్ శాఖ వెల్లడించింది. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకి సభ్యత్వం కల్పించి చీరలు పంచుతున్నారని వివరించింది. ప్రస్తుతం గోదాముల్లో ఇంకా 16 లక్షల చీరలు అందుబాటులో ఉన్నాయని పేర్కొంది. దీంతో పాటు సిరిసిల్ల నేతన్నలు తయారు చేసిన ఇందిరమ్మ చీరలను తయారైన వెంటనే జిల్లా కేంద్రాలకు అధికారులు పంపిస్తున్నారు. కోటి మంది మహిళలకు సభ్యత్వం ఇచ్చి, ప్రణాళికాబద్ధంగా కోటి చీరల పంపిణీని చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పిఆర్ శాఖ పేర్కొంది.

# కార్పొరేట్లకే లాభం... కార్మిక హక్కుల గల్లంతు

**– లేబర్ కోడ్ల రద్దు చేయాలంటూ ఏఐటీయూసీ నల్లకండువాలతో నిరసన**



**నేరేడుచర్ల ప్రతినిధి, నవంబర్ 29 (సూర్య సేన) :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లు కార్మిక హక్కులను హరించి కార్పొరేట్ల ప్రయోజనాలను కాపాడేలా ఉన్నాయని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు తీవ్రంగా విమర్శించారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నేరేడుచర్లలో నిర్వహించిన నల్లకండువా నిరసనలో మాట్లాడుతూ, కొత్త కోడ్లతో పరిశ్రమలను యాజమాన్యాలు ఇష్టమొచ్చినప్పుడు మూసివేయగలిగే పరిస్థితి ఏర్పడిందని, సమ్మె హక్కును బీజేపీ ప్రభుత్వం అమలులో లేకుండా చేసిందని ధ్వజమెత్తారు. 29 కార్మిక చట్టాలను పోరాటాలతో సాధించుకున్న కార్మికుల హక్కులను ప్రభుత్వం ఒక్కసారిగా దిగమింగేసిందని, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ, బోనస్ వంటి సౌకర్యాల్లో కోతలు పెట్టి వలస కార్మికుల జీవనాన్ని మరింత దుర్భరంగా చేసిందని పేర్కొన్నారు. 50 లక్షల పైబడిన నిర్మాణాలకే సెస్ చెల్లింపు తప్పనిసరి చేసిన నిర్ణయం పెద్ద కంపెనీలకే లాభమని, పని గంటలు పెంచడం, వారాంతపు సెలవులను తగ్గించడం వంటి మార్పులతో నిరుద్యోగం వేగంగా పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కార్మికులపై శ్రమదోపిడీ పెంచే లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కొమ్మరాజు వెంకట్, చింతల ఈశ్వరయ్య, దోమకొండ మనోజ్, దేవులపల్లి వెంకటాచారి, సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.


# ప్లాస్టిక్ రీసైకిల్ యూనిట్ ను సందర్శించిన మహాత్మా గాంధీ యూనివర్సిటీ విద్యార్థులు





**సూర్యాపేట, నవంబర్ 29 (సూర్య సేన) :** సూర్యాపేట మున్సిపాలిటీ లో అమలవుతున్న ప్లాస్టిక్ రీసైకిల్ యూనిట్ మరియు వర్మి కంపోస్టు తయారీ కేంద్రాన్ని నల్గొండ ఎం జి కాలేజ్ విద్యార్థులు శనివారం జమున నగర్,బాలేంలను సందర్శించారు. మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి విద్యార్థులకు పట్టణంలో చెత్త సేకరణ పై, ప్లాస్టిక్ వ్యర్థాలతో తయారుచేసిన టైల్స్, బ్రీక్స్, ఆకు ప్రెషర్ బోర్డులు మరియు వర్మి కంపోస్టు తయారీ విధానాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్,ప్రొఫెసర్ నవీన్ రావు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈ..వీ బ్యాటరీ చార్జింగ్ స్టేషన్ ప్రారంభం...



**రంగారెడ్డి, నవంబర్ 29 (సూర్య సేన) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం ఆదిభట్ల టిసిఎస్ సంస్థకు అతి సమీపంలో ఇవి మోటార్స్ చార్జింగ్ స్టేషనబడంగ్ పేట బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు మంగు రాఘవరావు ప్రారంభోత్సవం చేశారు. స్థానిక భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు వజ్రాసుధాకర్ శర్మ మనవడు శ్రీమతి రమాదేవి హరిహర శర్మ తనయుడు రోహిత్ శర్మ ఇవి బ్యాటరీ చార్జింగ్ సెంటర్ ను నెలకొల్పారు. ఈ సందర్భంగా మంగు రాఘవరావు మాట్లాడుతూ ఇవి మోటార్ చార్జింగ్ స్టేషన్ సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలోబడంగ్ పేట బ్రాహ్మణ సంఘం సహాయ కార్యదర్శి రాయప్రోలు వెంకట సుబ్రహ్మణ్యం బ్రాహ్మణ పెద్దలు జిల్లాల మధుసూదనరావు బిజెపి నాయకులు సుధాకర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# గనుల వద్దే థర్మల్

**1వ పేజీ తరువాయి**
శనివారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పవర్ పాయింట్ ప్రజెంటేషన్ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే జీఎస్‌డిపి 13 శాతం పెరగాలని, జీఎస్డీపీ పెరగాలంటే అదే స్థాయిలో విద్యుత్తు వినియోగం పెరుగుదల ప్రతి ఏటా10 శాతం ఉంటుందన్న అంచనాలున్నాయని భట్టి చెప్పారు. ఆ లెక్కన 2047 నాటికి 1,39,310 మెగావాట్లకు పైగా విద్యుత్ అవసరం ఏర్పడుతుందని, ఈ స్థాయిలో విద్యుత్ పెరుగుదల అవసరం ఉండగా ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 20,754 మెగావాట్లుగా ఉందని చెప్పారు. ఉత్పత్తి రంగాలైన తయారీ, వ్యవసాయ, సేవల రంగాలకు అవసరమైన నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రధానాశంగా ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. ప్రపంచ స్థాయి నగరాలతో పోటీపడే విధంగా తెలంగాణ అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నామని, ప్రపంచంలోని వివిధ దేశాల్లో తలసరి విద్యుత్ వినియోగానికి అనుగుణంగా తెలంగాణలో కూడా తలసరి విద్యుత్ వినియోగం పెంచడానికి ఆలోచన చేస్తూ ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గతంలో కంటే ఒకేసారి 10 శాతం విద్యుత్ డిమాండ్ పెరిగిందని భట్టి విక్రమార్క తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబులు దావోస్ వెళ్లి వివిధ సంస్థలతో ఎంవోలు చేసుకున్నారని, అందులో భాగంగా రాష్ట్రంలో ఏర్పాటు కానున్న డేటా, గ్లోబల్ సెంటర్స్ తో హైదరాబాద్ గ్లోబల్ హబ్ గా మారనుందన్నారు. ప్రతి ఏటా 10 శాతం మేర గ్రోత్ రేట్ : తెలంగాణ రాష్ట్రం 2014లో పవర్ డిమాండ్ 6,755 మెగావాట్లు ఉండేదని, 2025 నాటికి 17,162 కు పెరిగిందని భట్టి విక్రమార్క వివరించారు. 2025 –26 నాటికి 18,825 మెగావాట్లకు పెరిగే అవకాశం ఉందని, అదే 2035 నాటికి 48,827 మెగావాట్లకు పెరుగుతుందనే అంచనాలున్నాయని, 2025 నుంచి ప్రతి ఏటా 8.50 శాతం పెరుగుతుందో 2047 నాటికి ప్రతి ఏటా 10 శాతం మేర గ్రోత్ రేట్ ఉండే అంచనాలున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో భవిష్యత్తులో రాష్ట్ర జీఎస్డీపీని పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. తెలంగాణ ప్రజల విద్యుత్ అవసరాలు తీర్చేందుకు పెద్ద ఎత్తున ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వివరించారు. ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చేసిన దేశాలతో పోటీ పడేలా తెలంగాణ రాష్ట్రాన్ని నిర్మించేందుకు బలమైన పునాదులు వేస్తున్నామని, అందులో భాగంగా 2047 నాటికీ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని నిర్మించే లక్షంతో ముందుకు వెళుతున్న దశలో అందుకు అనుగుణంగా విద్యుత్తు ప్రణాళికలను తయారు చేశామన్నారు. ఉత్పత్తి రంగాలు పెద్ద ఎత్తున అభివృద్ధి చెందితేనే వాటి ద్వారా ఉత్పత్తి భారీ స్థాయిలో పెరిగి రాష్ట్ర జిఎస్డిపికి ఉపయోగపడతాయని, తద్వారా మన ఎకానమీ ఆశించిన స్థాయిలో పెరుగుతుందన్నారు.
విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 20,754 మెగావాట్లు : భవిష్యత్తులో విద్యుత్ డిమాండ్ అవసరాలు ఇలా ఉండగా ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 20,754 మెగావాట్లుగా ఉంది. కాబట్టి 2047 లక్ష్యానికి చేరుకునేందుకు విద్యుత్తు ఉత్పత్తిని పెంచుకోవాలన్నారు. విద్యుత్ వినియోగంలో 2030 నాటికి 50 శాతం గ్రీన్ ఎనర్జీనే ఉండాలని పారిస్ ఒప్పందం చెబుతోందని, 2070 నాటికి పూర్తిగా గ్రీన్ ఎనర్జీనే వినియోగించాలనే అందులో స్పష్టంగా ఉందన్నారు. గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం విద్యుత్తు పాలసీ తీసుకు రాకపోవడం వల్ల సోలార్, థర్మల్, విండ్, పంప్డ్ స్టోరేజీల్లో మనం వెనుకబడి ఉన్నామని చెప్పారు. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ప్రకారం 2029–30 నాటికి రాష్ట్రం మైనస్ 243 మిలియన్ యూనిట్లకు వెళుతుందని చెప్పారు. ఉత్పత్తిని పెంచుకోకపోతే ఇబ్బందులు : 2029 –30 నాటికి విద్యుత్ స్టోరేజీ 7366 మెగావాట్లు అవసరమని, సోలార్ పవర్ కొనుగోలు చేయాలంటే 25 ఏళ్ల అగ్రిమెంట్ చేసుకోవాల్సి ఉంటుందని, ఇప్పటికైనా విద్యుత్ ఉత్పత్తిని పెంచుకోకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని చెప్పారు. విద్యుత్ ను బ్యాటరీ స్టోరేజ్, పంప్డ్ స్టోరేజుల్లో అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందన్నారు. రాష్ట్రంలో 12 ప్రాంతాల్లో పంప్డ్ స్టోరేజ్ పాయింట్లకు అవకాశం ఉందని, పంప్డ్ స్టోరేజ్ కు తెలంగాణ అనుకూలమైన రాష్ట్రం అన్నారు. రాష్ట్రానికి కావాల్సిన వాటర్, ఎనర్జీ పుష్కలంగా ఉన్నాయని, ప్రపంచంతో పోటీపడే విధంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం ముందుకెళ్తున్నదన్నారు.

# వచ్చే ఏడాదికి కోచ్ ఫ్యాక్టరీ రెడీ

**1వ పేజీ తరువాయి**
తెలంగాణకు కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ గత 60 ఏళ్ల కల అని, ఆ స్వప్నం వచ్చే సంవత్సరం తెలంగాణ ప్రజలకు కలిసి రాబోతోందని చెప్పారు. ఇక్కడ పరిశ్రమలో స్థానిక యువతకే ఉద్యోగ ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. ఎంతో అత్యాధునికమైన కోచ్ ఫ్యాక్టరీ ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.
2023లో కాజీపేటలో రైల్వే తయారీ యూనిట్ నిర్మాణానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశార ని, పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. రూ. 521 కోట్ల వ్యయంతో రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌విఎన్‌ఎల్) ఈ ప్రాజెక్టును అమలు చేస్తోందని తెలియజేశా రు. మెయిన్ షాప్, టెస్ట్ షాప్, పెయింట్ షాప్, స్టోర్ వార్డ్, అడ్మిన్ బ్లాక్, రెస్ట్ హౌస్, క్యాంటీన్, సెక్యూరిటీ, టాయిలెట్ బ్లాక్స్, బౌండరీ వాల్, ఆర్‌యుబి, అంతర్గత రైల్వే ట్రాక్, రోడ్లు, ఎలక్ట్రిక్ సబ్‌స్టేషన్ క్యాంటీన్‌లను ఆర్‌ఎంయులో నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. 1 మెగావాట్ల పైకప్పు సో లార్ ప్లాంట్, సహజ పగటిపూట లైటింగ్ సహజ వెంటిలేషన్, ఎల్‌ఇడి లైటింగ్, మురుగునీటి శుద్ధి కర్మాగారం, వ్యర్థ జలాల రీసైక్లింగ్ ప్లాంట్, వర్షపు నీటి సేకరణ మొదలైన పనులు కూడా జరుగుతున్నాయని తెలిపారు. ఆర్‌ఎంయులో 16 కోచ్ మెము రేక్‌లను తయారుచేయాలని ప్రతిపాదించినట్లు తెలిపారు. రాబోయే రైల్వే తయారీ యూనిట్‌లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉంటుందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో రైల్వే మౌలిక సదుపాయాలు అపూర్వమైన అభివృద్ధిని సాధిస్తున్నాయనిపేర్కొన్నారు. ముందుగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ స్వాగత ప్రసంగం చేశారు. ఈ ప్రాజెక్టు ముఖ్యాంశాలను ఆర్వీఎన్ ఏల్ చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ సాయిప్రసాద్ మీడియాకు వివరించారు. శనివారం ఉదయం కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి వ రంగల్ రైల్వే స్టేషన్‌ను కూడా పరిశీలించారు, అక్కడ రైలు మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం ప్రయాణికు ల అనుభవాన్ని పెంచడం లక్ష్యంగా స్టేషన్‌లో అందించిన ప్ర యాణికుల సౌకర్యాలు సౌకర్యాలను ఆయన సమీక్షించా రు. దక్షిణ మధ్య రైల్వే సీనియర్ అధికారులు హాజరయ్యా రు. ఆయా కార్యక్రమాల్లో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ బిజయ్ కుమార్ రత్, సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ డాక్టర్ ఆర్. గోపాలకృష్ణన్, ఆర్‌విఎన్‌ఎల్ చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ పి.వి. సాయిప్రసాద్, దక్షిణ మధ్య రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఎ. శ్రీధర్, ఇతర సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు.

# గరిడేపల్లిలో పోలింగ్ కేంద్రాల పరిశీలన
## ఓటర్ల సౌకర్యాలపై అధికారులు ప్రత్యేక దృష్టి



**గరిడేపల్లి ప్రతినిధి, నవంబర్ 29 (సూర్య సేన) :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని గరిడేపల్లి మండల పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను అధికారులు శనివారం పరిశీలించారు. తహసీల్దార్ స్రవంతి, ఎంపీడీవో సరోజ, ఎస్సై చలికంటి నరేష్ బృందంతో కలిసి ప్రతి కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు.
కేంద్రాల్లో త్రాగునీటి సరఫరా, విద్యుత్, మరుగుదొడ్లు, ర్యాంపులు, భద్రతా ఏర్పాటులు వంటి మౌలిక వసతులపై అధికారులు సమగ్రంగా ఆరాతీశారు. ఎన్నికల రోజున ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓటు హక్కును వినియోగించుకునేలా సంబంధిత శాఖలు ముందస్తుగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సున్నితమైన మరియు అత్యంత సున్నితమైన కేంద్రాల్లో అదనపు భద్రతా బలగాల మోహరింపుపై ఎస్సై నరేష్ ప్రత్యేక సూచనలు చేశారు. రానున్న ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ కుట్రలు, కుతంత్రాలు చేస్తోంది : కెటిఆర్

**హైదరాబాద్:** చరిత్ర చెరిపేస్తే చెరిగిపోయేది కాదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెసిఆర్ తెలిపారు. తెలంగాణ కోసం చేసే ఉద్యమాన్ని ఉవ్వెత్తున తీసుకెళ్లింది మాజీ సిఎం కెసిఆర్ అని కొనియాడారు. తెలంగాణభవన్ లో బిఆర్ఎస్ దీక్షా దివాస్ నిర్వహించారు. కెసిఆర్ తెలంగాణ దీక్షకు 16 ఏళ్లు గడిచినందుకు తెలంగాణ భవన్ లో కెటిఆర్ మీడియాతో మాట్లాడారు.. తెలంగాణ కోసం పదవులు సైతం ఆయన వదిలేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కుట్రలు, కుతంత్రాలు చేస్తోందని విమర్శించారు. కౌరవులను కొట్టి మళ్లీ అధికారంలోకి వస్తామని, తెలంగాణ సంకెళ్లు తెంచిన నాయకుడు కెసిఆర్ అని తెలియజేశారు. ఉద్యమకాలంలో సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీని బలి దేవత అని తిట్టారని కెటిఆర్ పేర్కొన్నారు. కెసిఆర్ దీక్ష స్ఫూర్తితో పోరాడతామని, తెలంగాణకు మొదట్నుంచి కాంగ్రెస్ విలన్ అని మండిపడ్డారు. కెసిఆర్ ఏడాదిన్నరగా బయటకు రావట్లేదని అంటున్నారని, గోడకు వేలాడదీసిన తుపాకీ కూడా సైలెంట్ గా ఉంటుందని అన్నారు. కానీ.. బయటకు వచ్చినప్పుడు ఎలా పేలుతుందో తెలుస్తుందని సూచించారు. ఇప్పుడున్న సిఎం రేవంత్ రెడ్డి కెసిఆర్ పేరు లేకుండా ఒక్క ప్రసంగం చేశారా? అని ప్రశ్నించారు. నాయకుడు ఎప్పటికైనా నాయకుడే.. అర్భకుడు ఎప్పటికైనా అర్భకుడే అని ఎద్దేవా చేశారు. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసి వస్తే సంగతి తెలుస్తుందని, తెలంగాణ తల్లిని అవమానించే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.



# కర్ల రాజేష్ మృతికి కారకులైన పోలీసులపై చట్టపరమైన చర్యలు వెంటనే తీసుకోవాలి...

- చట్టాన్ని ఉల్లంఘించి రాజేష్ ను లాకప్ లో చిత్రహింసలు పెట్టిన చిలుకూరు ఎస్సై,కోదాడ రూరల్ సీఐలను తక్షణమే సస్పెండ్ చేయాలి.
- కేసు పెట్టిన తేదీకి నాలుగు రోజుల ముందే రాజేష్ ను ఎందుకు అదుపులో తీసుకొని పోలీస్ స్టేషన్ లో పెట్టారు.
- రాజేష్ కు న్యాయం కోసం ,బాధ్యులపై చర్యల కోసం ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం.
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ' పద్మశ్రీ ' మంద కృష్ణ మాదిగ



కోదాడ ప్రతినిధి, నవంబర్ 29 (సూర్య సేన) : కోదాడ పట్టణానికి చెందిన మాదిగ యువకుడు కర్ల రాజేష్ ను అకారణంగా లాకప్ లో బంధించి చిత్రహింసలకు గురి చేసి అతని చావుకు కారణమైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని, అలాగే కోదాడ రూరల్ సీఐ ని తక్షణమే సస్పెండ్ చేయాలని , కర్ల రాజేష్ మృతికి కారకులైన బాద్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునేంత వరకు ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు " పద్మశ్రీ" మంద కృష్ణ మాదిగ అన్నారు. సూర్యాపేటలోని జి వి గార్డెన్ లో ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల కార్యవర్గ సమావేశం జిల్లా ఇంచార్జి బచ్చలకూర వెంకటేశ్వర్లు మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ " సిఎంఆర్ఎఫ్ చెక్కుకు సంబంధించిన విషయంలో బాధితుడు ఈ నెల 8 వ తేదీన కేసు పెడితే , చిలుకూరు పోలీసులు ఈ నెల 4 వ తేదీననే ఏ పిర్యాదు లేకుండా కర్ల రాజేష్ ను ఎందుకు అదుపులో తీసుకొని పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారు? అని ప్రశ్నించారు. ఈ నెల 4 వ తేది నుండి 10 వ తేది వరకు చట్టవిరుద్ధంగా ఉదయం నుండి సాయంత్రం వరకు చిలుకూరు పోలీస్ స్టేషన్ లో అలాగే రాత్రి సమయంలో కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో నిర్బంధించి హింసించడం ఏ చట్టం , ఏ రాజ్యాంగం ప్రకారం న్యాయమో చెప్పాలని డిమాండ్ చేశారు. కనీసం ఈ రెండు పోలీసు స్టేషన్లలో కుటుంబ సభ్యులను కూడా కలవనీయకుండా అమానవీయంగా ప్రవర్తించడం అమానుషం అని అన్నారు. మాదిగలు అంటే ఎందుకు అంత చిన్నచూపు ప్రశ్నించారు ? పోలీసులు పెట్టిన కేసులోనే %ూ%4 గా రాజేష్ ఉన్నాడు, కానీ %ూ1, ూ2, ూ%3 ముగ్గురి మీద దృష్టి పెట్టకుండా కేవలం ఈ కేసులో అమాయకుడైన %ూ%4 గా ఉన్న రాజేష్ ను పోలీసుస్టేషన్ లో పెట్టుకొని చిత్రహింసలకు గురి చేయడం అత్యంత దారుణం. రాజేష్ మృతికి చిలుకూరు ఎస్సై మరియు వారి సిబ్బంది కారణం కనుకనే ఈ కేసులో రాజీ కుదిర్చి తప్పించుకోవడానికి సూర్యాపేట డీఎస్పీగా ఉన్న దళిత సామాజిక వర్గానికి చెందిన అధికారిని పంపించారని అన్నారు. ఈ సంఘటనలో చిలుకూరు ఎస్సై, కోదాడ డీఎస్పీ ఇద్దరు రెడ్డి సామాజిక వర్గాన్ని చెందిన వారు కనుకనే కోదాడ ఎంఎల్ఏ వారిని కాపాడే ప్రయత్నం చేశారని అన్నారు.ఇది సరింది కాదని అన్నారు.తక్షణమే చట్టాన్ని ధిక్కరించి అక్రమంగా కర్ల రాజేష్ ను అదుపులోకి తీసుకొని తీవ్రంగా హింసించిన చిలుకూరు ఎస్సై మరియు కోదాడ రూరల్ సీఐ లను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.అలాగే వారి మీద హత్య కేసు మరియు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మొత్తం ఈ ఘటన మీద హైకోర్టు సిట్టింగ్ జడ్జీ చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికీ 13 రోజులు గడిచినా ప్రభుత్వం కానీ పోలీసు ఉన్నతాధికారులు స్పందించకపోవడం దారుణం.రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు, మృతికి కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేంత వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు.రేపటి నుండి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల ఆద్వర్యంలో ఉద్యమ కార్యాచరణను మొదలవుతుందని అన్నారు.

ఈ సమావేశంనాకి జిల్లా ఇంచార్జీ బచ్చలికూర వెంకటేశ్వర్లు మాదిగ అద్యక్షత వహించారు.

ఈసమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, ఎమ్మెస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ ,జిల్లా ఇంచార్జీ లు కందుకూరు సోమన్న , ఆడెపు నాగార్జున మాదిగ,బొడ సునీల్,బొజ్జ సైదులు,నాయకులు బకరం శ్రీనివాస్ మాదిగ, నల్ల చంద్ర స్వామి మాదిగ, ఏపూరి రాజు ,ఈరిగి శ్రీశైలం మాదిగ,చింత వినయ్ మాదిగ,మాదిగ లాయర్ల ఫెడరేషన్ ఎంజెఎఫ్ నాయకులు జయకర్, బీవీ రత్నం, విరే విరేశ కుమార్,సీనియర్ నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ,జానకిరామయ్య చౌదరి, మహిళా నాయకురాళ్లు కూరపాటి కమలమ్మ పిడమర్తి నాగేశ్వరి, రాష్ట్ర నాయకులు ఎర్రవీరస్వామి కొండపల్లి ఆంజనేయులు ఏలమర్తి రాము, మేడి శంకర్ మాదిగ, బాలచంద్రుడు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో అధికారులు పొరపాటులకు తావివ్వకుండా విధులు నిర్వర్తించాలి




- ఎన్నికల సాధారణ పరిశీలకులు ఐఏఎస్ అధికారి రవి నాయక్

సూర్యాపేట కలెక్టరేట్, నవంబర్ 29 (సూర్య సేన) : గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఎలాంటి పొరపాటులకు తావివ్వకుండా విధులు నిర్వర్తించాలని గ్రామపంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు ఐఏఎస్ అధికారి రవి నాయక్ అన్నారు. సూర్యాపేట జిల్లాకు సాధారణ పరిశీలకులుగా నియమితులైన ఆయన శనివారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్, జిల్లా వ్యయ పరిశీలకులు హుస్సేన్ తో కలిసి గ్రామపంచాయతీ ఎన్నికలపై ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి ఎక్స్పెండిచర్ బృందాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ అబ్జర్వర్ రవి నాయక్ ఐఏఎస్ మాట్లాడుతూ ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎఫ్ టి విధులు కేటాయించిన సిబ్బంది ఎన్నికల కమిషన్ రూల్స్ పాటిస్తూ బాధ్యతయుతంగా ఖచ్చితమైన సమాచారాన్ని మాత్రమే ఇవ్వాలని సహాయక వ్యయ పరిశీలకులు ఎన్నికలలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని ఏ రోజు నివేదికలు ఆ రోజే పంపించాలని నివేదికలు ఎలాంటి తప్పులు లేకుండా ఖచ్చితంగా ఉండాలని చెప్పారు. ఎన్నికల నివేదికల సమర్పణ ఎన్నికల విధుల నిర్వహణలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు మండలానికి ఒక బృందం చొప్పున ఉండాలని సమావేశాలు, మీటింగుల్లో పిఎస్ సిస్టం తో సహా అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ప్రతిదీ వీడియోగ్రఫీ చేయించాలని అన్నారు. ఎఫ్ ఎస్ టి,ఎస్ ఎస్ టి బృందాలు తనిఖీల సందర్భంగా పదివేల రూపాయలకు మించి ఆర్టికల్స్ తీసుకువెళ్తున్న, 50 వేలకు నుంచి నగదును తీసుకువెళ్లే వారి వాహనాలను సీజ్ చేయాలని సీజ్ అనంతరము సీజ్ చేసినట్లుగా ఎంపీడీవో కార్యాలయం తో పాటు మరొక కాపీని సీజ్ కాబడిన వారికి అప్పగించాలన్నారు. ఎలాంటి తప్పులు దొర్లకుండ విధులు నిర్వర్తించాలని ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అధికారులు సర్పంచ్ వార్డు సభ్యులుగా పోటీ చేయు అభ్యర్థులు ఏదైనా నగదు, ఆర్టికల్స్, లిక్కర్స్ తరలిస్తే అట్టి ఎక్స్పెండిచరును వారి ఖాతాలో జమ చేయాలని, ప్రతి ఏఈఓ ఏ రోజు నివేదిక ఆ రోజు సాయంత్రం ఐదు గంటలకల్లా నోడల్ ఆఫీసర్ కి సమర్పించాలని ప్రతిదీ రేట్ చార్ట్ ప్రకారం ఖర్చులను అభ్యర్థి ఖాతాలో నమోదు చేయాలని, లోకల్ ప్రింటింగ్ ప్రెస్ మీద నిఘా ఉంచాలని ఏ ఈ ఓ లు ఎంపీడీవోలతో కలిసి సర్పంచ్ వార్డు సభ్యులుగా పోటీ చేయు అభ్యర్థులతో సమావేశం ఏర్పాటు చేసుకోవాలని, వీడియో సర్వే లైన్స్ సిబ్బంది వీడియో ఫుటేజ్ ఎంపీడీవో కు సమర్పించి అట్టి ఫుటేజీని కంప్యూటర్ హార్డ్ డిస్క్, పెన్ డ్రైవ్ లో సేవ్ చేసుకోవాలని, గ్రామాలలో లిక్కర్ తరలించే అభ్యర్థులను గుర్తించి అట్టి లిక్కర్ ను సీజ్ చేసి అభ్యర్థి ఖాతాలో జమ చేయాలని అభ్యర్థి వ్యయము కంటే ఎక్కువగా ఖర్చు చేసినచో అట్టి అభ్యర్థిని అనర్హుడిగా ప్రకటించటం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల విధులు బాధ్యతాయుతంగా సక్రమంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చి విజయవంతంగా ఎన్నికలు పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. తదుపరి వ్యయ పరిశీలకులు బి.హుస్సేన్ మాట్లాడుతూ ఏఈఓ లు వారి కేటాయించిన మండలాలలోకి వెళ్లి ఎంపీడీవోలతో కలిసి వారికి కేటాయించిన గ్రామపంచాయతీలను తనిఖీ చేసి ఎటువంటి నగదు, వస్తువులు, లిక్కర్, పేపర్ పాంప్లెట్లు దొరికిన వాటిని సిజ్ చేసి అభ్యర్థి ఖాతాలో వెయ్యాలని బాధ్యతాయుతంగా తప్పులు లేకుండా విధులు నిర్వహించాలని అన్నారు. ఇట్టి సమావేశంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, డిపిఓ యాదగిరి, డి ఆర్ డి ఏ పి డి వి వి అప్పారావు, డి సి ఓ పి ప్రవీణ్ కుమార్, జిల్లా ఫారెస్ట్ అధికారి సతీష్, జోనల్ ఆఫీసర్ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దివ్యాంగుల క్రీడా పోటీలు ప్రారంభం



సూర్యాపేట, నవంబర్ 29 (సూర్య సేన): అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి కె. నరసింహ రావు అధ్యక్షతన శనివారం జిల్లాలో దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూ దివ్యాంగులు క్రీడల ఆటలు ఆడుతూ స్పోర్ట్స్ ద్వారా దివ్యాంగులలో మానసిక ఉల్లాసం, మనోధైర్యం కలుగుతుందన్నారు , అనంతరం జెండా ఊపి క్రీడా పోటీలను ప్రారంభించారు. దివ్యాంగులు క్యారం బోర్డ్, చెస్, పరుగుపందెం,షార్ట్ పుట్ లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి డిసెంబర్ 3న జరిగే జిల్లా స్థాయి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమంలో బహుమతులు ప్రధానం చేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి వెంకట రమణ, డి.ఈ.వో అశోక్ ,జిల్లా యూత్%డ% స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి,సిడీపీవో , సూపర్ వైజర్స్,కార్యాలయ సిబ్బంది,దివ్యాంగుల సంఘాల అధ్యక్షులు, నాయకులు , అపూర్వ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బొట్టుగూడ ఉన్నత పాఠశాలకు నూతన భవనాన్ని నిర్మిస్తున్న మంత్రి కోమటి రెడ్డి ని ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థులు....



హైదరాబాద్, నవంబర్ 29 (సూర్య సేన): నల్గొండ పట్టణంలో అత్యంత ప్రాముఖ్యత చెందిన బొట్టుగూడ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణాన్ని కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టడం పట్ల బొట్టుగూడ పాఠశాల పూర్వ విద్యార్థులు నేడు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి ని నేడు హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలసి ఘనంగా సన్మానించారు.

దాదాపు ఏడు దశాబ్దాల చరిత్ర గలిగి జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు, ఎందరో ప్రముఖ ఉపాధ్యాయులు బోధించిన బొట్టుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్నేళ్ళుగా ప్రయివేటు భవనంలో కొనసాగుతోంది. ఈ పాఠశాలకు శాశ్వత భవనం కావాలని మంత్రికి పూర్వ విద్యార్థులు విజ్ఞప్తి చేయగా ప్రకాశం బజార్ సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో రూ. 8 కోట్ల వ్యయంతో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టారు. కార్పొరేట్ స్థాయి సౌకర్యాలతో డిజిటల్ క్లాసులు, కంప్యూటర్ విద్య, ఇంగ్లీష్ %డ% ఉర్దూ మీడియం బోధనకు ప్రాధాన్యత ఇస్తూ నిర్మాణం చేపట్టారు. ఇందుకు కృతజ్ఞతగా, బొట్టుగూడ పాఠశాల పూర్వ విద్యారులైన నల్గొండ జిల్లా వక్ఫ్ బోర్డు ప్రసిడెంట్ హఫీజ్ ఖాన్, జీహెచ్ఎంసీ అడిషనల్ కమీషనర్ ఎన్. రఘుప్రసాద్, అడిషనల్ ఎస్.పి. పూర్ణ చందర్, సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ కన్నెకంటి వెంకట రమణ, అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్ హలీం, గొట్టిపర్తి వేణుగోపాల్, ఏ. విశ్వేశ్వర్ రావు తదితరులు మంత్రి వెంకట రెడ్డిని కలసి ఘనంగా సన్మానించారు. కాగా, నూతనంగా నిర్మిస్తున్న బొట్టుగూడ పాఠశాల నిర్మాణ పనులు దాదాపుగా పూర్తయ్యాయని త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీద దీన్ని ప్రారంభించనున్నట్లు మంత్రి కోమటి రెడ్డి వెల్లడించారు.

# డిసెంబర్ ఒకటిన సమాచార భవన్ ఎదుట జర్నలిస్టుల ధర్నా



- విజయవంతం చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ పిలుపు

హైదరాబాద్, నవంబర్ 29 (సూర్య సేన) : దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిసెంబర్ ఒకటిన "ఛలో సమాచార భవన్" హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార శాఖ కమీషనరేట్(సమాచారభవన్) ఎదుట జర్నలిస్టుల ధర్నా నిర్వహించనున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య తెలిపారు. శనివారం ఆయన ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కో-కన్వీనర్లు వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్ తదితరులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నప్పటికీ జర్నలిస్టులకు సంబంధించిన సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కారం కాలేదని, కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదని అన్నారు. ఇక జర్నలిస్టులకు ఇస్తామన్న ఇళ్లస్థలాల ఊసే లేదని, ఆరోగ్య భీమా పథకం అటకెక్కిందని, చిన్న మధ్య తరహా పత్రికలు సంక్షోభంలో పడ్డాయని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు గత ప్రభుత్వమే తీరని అన్యాయం చేసిందంటే...ఈ ప్రభుత్వం కూడా మరింత అన్యాయం చేస్తోందని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యలను త్వరగా పరిష్కరిస్తామంటూ ముఖ్యమంత్రి, సమాచార శాఖ మంత్రి పలు మార్లు హామీలిటచ్చారే తప్ప ఆచరణలో పెట్టలేదని, చివరికి జర్నలిస్టుల ప్రతినిధిగా ఉన్న మీడియా అకాడమీ ఛైర్మన్ కూడా కమిటీ పేరుతో కాలయాపన చేసి చివరికి చేతులెత్తేసినట్లు తెలుస్తోందని అన్నారు. సుప్రీకోర్టు తీర్పును సాకుగా చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం లేదని, ఇది చాలా అన్యాయమని, మనసుంటే మార్గం ఉంటుందన్న ఆలోచనతో ప్రత్యామ్నాయ జీవో ద్వారా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వొచ్చని అన్నారు.

జర్నలిస్టుల సమస్యలలో ప్రధానమైన ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులతో పాటు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ళలో ఉచిత విద్య, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక సదుపాయాలు, చనిపోయిన జర్నలిస్టు కుటుంబానికి ప్రభుత్వం ఇస్తున్న లక్ష రూపాయల సహాయాన్ని రూ.10 లక్షలకు పెంచడం తదితర డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ డిమాండ్ల సాధనకై డిసెంబర్ ఒకటిన తలపెట్టిన "ఛలో సమాచారభవన్" కార్యక్రమంలో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవతం చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు.

# టీడబ్ల్యూజేఎఫ్ నుంచి సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శుల తొలగింపు



- ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య

హైదరాబాద్, నవంబర్ 30 (సూర్య సేన) : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నుంచి సూర్యాపేట జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఐతగాని రాంబాబు, బుక్క రాంబాబులను శాశ్వతంగా తొలగిస్తున్నట్లు ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య ప్రకటించారు. వీరిద్దరితో పాటు ఆ జిల్లాకు చెందిన రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నాయిని శ్రీనివాస రావును కూడా ఫెడరేషన్ నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించారు. ఇక నుంచి వీరికి టీడబ్ల్యూజేఎఫ్ తో ఎటువంటి సంబంధం లేదని, సంఘం పేరుతో ఎలాంటి కార్యక్రమాలు చేయరాదని ఆయన హెచ్చరించారు. ఈనెల 15వ తేదీన హైదరాబాద్ లో జరిగిన ఫెడరేషన్ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు వీరిని బహిష్కరించడం జరిగిందని తెలిపారు.

సంఘం నుంచి బహిష్కరణకు గురైన బసవపున్నయ్యతో కలిసి సంఘం వ్యవస్థాపక సభ్యులను విభేదించి, ఫెడరేషన్ నియమ నిబంధనలకు విరుద్దంగా వ్యవహరించిన వీరిని సంఘం నుంచి శాశ్వతంగా తొలగించాల్సి వచ్చిందని అన్నారు. తన ఆధ్వర్యంలో జరిగిన సూర్యాపేట జిల్లా మహాసభ జరిగి, జిల్లా కమిటీ ఎన్నికై ఏడాది అవుతున్నా...ఇంత వరకు ఒక్క సమావేశం కూడా పెట్టకుండా, ఏ ఒక్క అసెంబ్లీ నియోజకవర్గంలో కమిటీ ఎన్నిక చేయకుండా, సభ్యత్వం పెంచకుండా, వ్యక్తిగత ఎజెండాతో ఇష్టానుసారంగా వ్యవహరించి, సంఘం బాధ్యతల్లో ఉన్న తోటి జర్నలిస్టులపై దౌర్జన్యం చేయడం, రాష్ట్ర అధ్యక్షుడికి వ్యతిరేకంగా వ్యవహరించడం వంటి చర్యలకు పాల్పడుతూ సంఘాన్ని విచ్ఛిన్నం చేయడానికి పూనుకున్నారని ఆయన ఆరోపించారు.


# ప్రభుత్వ పథకాల చేరవేతలో సమాచార శాఖ ఉద్యోగుల పాత్ర కీలకం



- సమాచార శాఖ సహాయ సంచాలకు యు. వెంకటేశ్వర్లు

నల్గొండ కలెక్టరేట్, నవంబర్ 29 (సూర్య సేన) : ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో సమాచార శాఖ ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తారని సమాచార శాఖ సహాయ సంచాలకు యు. వెంకటేశ్వర్లు అన్నారు.

సమాచార శాఖలో సుదీర్ఘకాలం పనిచేసి పదవీ విరమణ పొందుతున్న జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ చిట్టి మల్ల శ్రీనివాస్ పదవీ విరమణ సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ సమాచార శాఖలో చిత్ర ప్రదర్శన ద్వారా ప్రజలను చైతన్యం కల్పించిన సమయం నుండి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అమల్లోకి వచ్చిన ప్రస్తుత కాలము వరకు వివిధ దశలలో ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించి తన వంతు కృషిచేసిన సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ ను అభినందించారు. పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. సూర్యపేట జిల్లా ఉపకార నిర్వాహక సమాచార ఇంజనీరు మల్లేశం, మల్టీజోన్ -2 సూపరింటిండెంట్ ఖాజా మోహియుద్దిన్, విశ్రాంత డిపిఆర్ఓ పివి రావు ,తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసంబంధాల అధికారి నల్గొండ, సూర్యపేట ఉపకార నిర్వాహక సమాచార ఇంజనీర్ కార్యాలయ సిబ్బంది, శ్రీనివాస్ కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, మీడియా ప్రతినిధులు పదవీ విరమణ పొందుతున్న శ్రీనివాసులు ను శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు.



# కళలు, సాంప్రదాయ మహోత్సవాలతో జాతీయ ఐక్యమత్యం






- రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

హైదరాబాద్ / బొల్లారం, నవంబర్ 29 (సూర్య సేన) : కళలు, సాంప్రదాయ మహోత్సవంతో జాతీయ ఐక్యమత్యం బలోపేతమవుతుందని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శనివారం బొల్లారం రాష్ట్రపతి నిలయంలో జరిగిన భారతీయ కళా మహోత్సవం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సాంప్రదాయ కళలు, భారతీయ శిల్పకళ, జానపద నృత్యాలు, సంగీత ప్రదర్శనలు వంటి అనేక సాంస్కృతిక, కళ మహోత్సవాల గురించి యువతి యువకులు తెలుసుకోవాలని కోరారు.

## సంపాదకీయం

ఆదివారం, నవంబర్ 30, 2025

### ఎన్నాళ్లీ మారణహోమం!

దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం సాయంత్రం ఎర్రకోట సమీపంలో బాంబు పేలుళ్లు జరిగాయి. ఎర్రకోట సమీపంలోని మెట్రో స్టేషన్ దగ్గర గేట్ -1 వద్ద పార్కింగ్ చేసిన ఓ కారులో పేలుళ్ళు జరిగాయి. ఈ ఘటనలో ఐదు కార్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. సమీపంలో ఉన్న దుకాణాల తలుపులు, కిటికీలు ధ్వంసమయ్యాయి. ఈ ఘటన జరిగిన తర్వాత బాంబ్ స్క్వాడ్ బృందాలతో ఘటన స్థలానికి చేరుకున్నారు. దర్యాప్తు మొదలుపెట్టారు. మొదట్లో ఈ ఘటనలో ఒకరు మృతి చెందినట్లు వార్తలు వచ్చాయి. ఆ తర్వాత చనిపోయిన వారి సంఖ్య ఎనిమిదికి పెరిగింది. పేలుడు ఘటనలో 8 మంది దుర్మరణం చెందారు. పేలుడు వల్ల 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. వారి శరీరాలు పూర్తిగా ఛిద్రమయ్యాయి. గాయపడిన వారిని ఎల్ ఎన్ జీ పీ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనలో చాలావరకు వాహనాలు ధ్వంసమైనట్టు తెలుస్తోంది. ఘటనా స్థలంలో దర్యాప్తు బృందాలు విచారణ మొదలుపెట్టాయి. ఈ పేలుడు వెనక ఉగ్ర ఉందేమోనన్న కోణంలో దర్యాప్తును మొదలు పెట్టాయి. ఆదివారం యాంటీ టెర్రరిజం స్క్వాడ్ విస్తృతంగా దాడులు జరిపింది. ఈ దాడుల్లో ఉగ్ర మూలాలు ఉన్న వ్యక్తులను అరెస్ట్ చేసింది. వారిని అరెస్టు చేసిన తర్వాత ఒకరోజు వ్యవధిలో ఈ ఘటన జరగడం విశేషం. ఉగ్రవాదులు మనదేశంలో దాడులు జరపడానికి కుట్రలు పన్నారని యాంటీ టెర్రరిజం స్క్వాడ్ దర్యాప్తులో తేలింది. పలు ప్రాంతాలలో ఉగ్రవాదులను దర్యాప్తు బృందం అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఇది జరిగిన ఒక రోజు వ్యవధిలోనే ఈ దారుణం చోటుచేసుకుంది. దీని వెనుక ఉగ్రవాదులు ఉన్నారని దర్యాదు బృందం అధికారులు అనుమానిస్తున్నారు. లోతుగా దర్యాప్తు మొదలుపెట్టారు. మన దేశంలో గడిచిన వారం రోజుల వ్యవధిలో ఉగ్రవాద వ్యతిరేక పోలీసుల బృందం విస్తృతంగా దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో నలుగురు డాక్టర్లు అరెస్టు అయ్యారు.. వీరి వద్ద నుంచి పోలీసులు ఏకంగా 2900 వందల కిలోల పేలుడు పదార్థాలను, రైఫిళ్ళు, పిస్టల్స్, రిసిన్, అమోనియం నైట్రేట్ వంటి విష పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.. ఈ పరిణామం జరిగిన గంటల వ్యవధిలోనే ఢిల్లీలో భారీ పేలుడు చోటుచేసుకుంది. వాస్తవానికి ఈ పేలుడు అనేక సంచలన విషయాలను బయటపెట్టింది. ఉగ్రవాద వ్యతిరేక బృందం నలుగు డాక్టర్లను అరెస్ట్ చేసిన తర్వాత.. ఉగ్ర కుట్ర బయటపడింది. ఢిల్లీ ప్రాంతంలోని ఫరీదాబాద్ లో అల్ ఫలాయ్ యూనివర్సిటీ లో అధ్యాపకుడిగా పని చేస్తున్న డాక్టర్ ముజమిల్ షకీల్, జమ్మూ కాశ్మీర్ ప్రాంతానికి చెందిన డాక్టర్ ఆదిల్ అహ్మద్ రథర్, గుజరాత్ లోని డాక్టర్ అహమ్మద్ మోహియుద్దీన్ సయ్యద్, ఉత్తరప్రదేశ్ రాష్ట్ర చెందిన మహిళ డాక్టర్ ను ఉగ్రవాద వ్యతిరేక పోలీసుల బృందం అరెస్ట్ చేసింది.. జమ్ము కాశ్మీర్, ఫరీదాబాద్ ప్రాంతాలలో పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించారు.. ఇందులో ఏకంగా నలుగురు పట్టు పడ్డారు. సమాజంలో వీరిని ఎవరు కూడా అనుమానించారనే ఉద్దేశంతోనే ఉగ్రవాద సంస్థలకు నిత్యం అందుబాటులో ఉండేవారు. దేశవ్యాప్తంగా దాడులకు ప్రణాళిక రూపొందించారు. అరెస్ట్ అయిన వైద్యులు జైషే ఏ మహమ్మద్, అన్సార్ గజ్వతుల్ హింద్ అనే ఉగ్రవాద సంస్థల తో సంబంధం ఉన్నట్టు విచారణలో తేలింది. డాక్టర్ కాబట్టి ఎవరూ అనుమానించరనే ఉద్దేశంతోనే వీరు ఉగ్రవాద సంస్థలకు టచ్ లో ఉండేవారని తెలుస్తోంది. ఇక అరెస్టు అయిన వారిలో ఇద్దరు డాక్టర్లు 2018 -2021 కాలంలో భారత భద్రతా దళాల దాడిలో గాయపడిన ఉగ్రవాదులకు చికిత్స అందించారని తెలుస్తోంది.. ఇక ఇదే క్రమంలో ఇంటెలిజెన్స్ వర్గాలు ఈ మాడ్యూల్ మొత్తాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.. ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు కూడా ఉగ్రదాడి అని అనుమానాలు వ్యక్తమౌతున్న నేపథ్యంలో.. ఈ నలుగురు పట్టుబడ్డారు. దేశ రాజధానిలో పేలుడు జరిగిన నేపథ్యంలో ఈ ఘటన సంచలనంగా మారింది. సరిగ్గా ఆదివారం ఆముదంతో విషయం తయారు చేసే వందల మందిని చంపడానికి కుట్ర చేసిన హైదరాబాద్ ఉగ్రవాది సయ్యద్ అహ్మద్ మోహియుద్దీన్, మరో ఇద్దరు ఐసిస్ సానుభూతిపరులను గుజరాత్ ఏటీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ ఘటన జరిగిన ఒక రోజు వ్యవధిలోనే ఈ దారుణం చోటు చేసుకోవడం గమనార్హం. ఆముదం గింజలను ప్రాసెస్ చేసి.. మిగిలిపోయిన వ్యర్థాలతో అత్యంత ప్రమాదకరమైన రైసిన్ అనే విష రసాయనాన్ని తయారు చేశారు. ఈ వ్యవహారం దర్యాప్తు బృందం అధికారుల విచారణలో తేలింది. గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ ఇటీవల ముగ్గురు ఉగ్రవాదులను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. వీరు దేశవ్యాప్తంగా ఉగ్రదాడులకు కుట్ర చేశారని భద్రతా అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో నిఘా వర్గాలు హెచ్చరికలు జారీ చేశాయి. భారత్ చుట్టూ ఉగ్రవాదాన్ని విస్తరించేందుకు పాకిస్తాన్ కుట్రలు చేస్తోందని పేర్కొన్నాయి. అందులో భాగంగా భారత సరిహద్దు దేశాలైన నేపాల్, బంగ్లాదేశ్‌లోని పలు ప్రాంతాల్లో.. ఉగ్ర స్థావరాలు, శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపాయి. భారత సరిహద్దులకు కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉగ్ర నివాసాలన ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పాయిఆపరేషన్ సిందూర్ తర్వాత ఉగ్ర స్థావరాల ఏర్పాటు మరింత వేగవంతమైనట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.

సూర్యసేన

దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం

సంప్రదించండి: 9951241048

# నేతన్నకు భరోసా ఏదీ?



యాదాద్రి భువనగిరి: కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పే మాటలకు.. చేసే పనులకు పొంతన లేదు. ఎన్నికల సమయంలో అడ్డగోలుగా హామీలు ఇచ్చి.. తీరా అధికారంలోకి వచ్చాక మొండి చెయ్యి చూపిస్తున్నది. ఇందుకు ఉదాహరణే నేతన్న భరోసా పథకం. అధికారంలోకి వచ్చి రెండేండ్లు గడుస్తున్నా ఈ పథకం పత్తా లేదు. ఒకసారి మార్గదర్శకాల పేరుతో.. మరోసారి దరఖాస్తుల పేరుతో హడావుడి చేయడం తప్ప నేతన్నలకు ఒరిగిందేమీ లేదు. చేనేత కార్మికులకు జీవనోపాధి కల్పించేందుకు చేనేత అభయహస్తం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేనేత భరోసా పథకం రూపొందించింది. ఈ సీం కింద చేనేత కార్మికులకు ఏడాదికి గరిష్టంగా రూ.18 వేలు, రెండు విడతల్లో రూ.9 వేల చొప్పున వస్తాయి. నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోనే డబ్బులు జమ అవుతాయి. అనుబంధ కార్మికులకు ఏడాదికి రూ.6 వేలు అందుతాయి. రెండు విడతల్లో రూ.3 వేల చొప్పున వస్తాయి. అం టూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఊదరగొట్టింది.

**మార్గదర్శకాల పేరుతో ఆర్భాటం:** నెల రోజుల్లో కార్మికుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని, నాలుగు నెలల క్రితం చెప్పినా నేటికీ చేనేత కార్మికులకు భరోసా అంద లేదు. మార్గదర్శకాల పేరుతో ప్రభుత్వం ఆర్భాటం చేసింది. అనేక నిబంధనలు పెట్టింది. 18 ఏండ్లు నిండిన చేనేత, అనుబంధ కార్మికులు ఇందుకు అర్హులు. జియో-ట్యాగ్ చేసిన మరమగ్గాలపై పనిచేయాలి. డైయింగ్, టైయింగ్, డిజైనింగ్, వార్పింగ్, వైండింగ్, సైజింగ్ లాంటి ప్రీలూమ్/ప్రిపరేటరీ పనులు చేయాలి. చేనేత వృత్తి ద్వారా వార్షిక ఆదాయంలో కనీసం 50 శాతం సంపాదించాలి.

కార్మికులు కనీసం 50 శాతం వార్పు పనులు పూర్తి చేయాలి. మొదటి విడతలో 50 శాతం వార్పు పూర్తి చేయని వారు.. రెండో విడతలో టార్గెట్ హిట్ చేస్తే, ఏడాది చివర్లో పూర్తి సాయం అందుతుంది. ఆర్థిక సాయం ఏడాదికి రెండు విడతల్లో ఏప్రిల్-సెప్టెంబర్, అక్టోబర్-మార్చి లో అందిస్తామని చెప్పింది. ప్రభుత్వం ఇంతహడావుడి చేసినా అడుగు ముందుకు పడలేదు.

**దరఖాస్తులకే పరిమితం:** నేతన్న భరోసా పథకానికి జూలైలో నిధులు విడుదల చేశామని చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే నేత కార్మికుల నుంచి దరఖాస్తులు సైతం స్వీకరించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 5250 మంది నేతకార్మికులు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకొని.. ఆశగా ఎదురుచూస్తున్నారు.

ఇప్పటికే రెండు దఫాల సాయంఅందాల్సి ఉన్నా.. నేటికీ ఈ పథకం కార్యరూపం దాల్చ లేదు. ప్రభుత్వం మగ్గానికి లేబుళ్లు రావాలని, అవిస్టిక్ చేశాకే పథకం ప్రారంభమవుతుందని అధికారులు చెబుతున్నారు. **నాటి పథకానికి తిలోదకాలు:** నాటి కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చేనేత మిత్ర పథకం తీసుకొచ్చారు. కార్మికులకు రసాయనాలు, నూలుపై 40 శాతం రాయితీ కల్పించారు. కొందరికిఅవగాహన లేకపోవడం, సబ్సిడీ పొందే ప్రక్రియ తెలియక దాన్ని పొందలేకపోయారు. దీని స్థానంలో మగ్గం మీద పనిచేసే ప్రతి కార్మికుడికీ నెలనెలా రూ.3వేల సాయం చేయాలని భావించారు. కార్మికుల బ్యాంకు ఖాతాలో రూ. 3వేలు జమ చేశారు. ఇందులో నేతకార్మికుడికి రూ.2వేలు, అనుబంధ కార్మికులకు రూ.వెయ్యి ఖాతాల్లో జమ చేశారు. కాంగ్రెస్ సరారు వచ్చాక పైసా ఇవ్వలేదు. సర్కారు ఈ పథకాన్ని నిలిపివేసింది.


# ప్రభుత్వ సంక్షోభ హాస్టళ్లు !?

సంక్షేమ హాస్టళ్లు సంక్షోభ హాస్టళ్లుగా మారుతున్నాయి. ఉమ్మడి ఎపిలో ఎలా ఉన్నాయో..ఇప్పుడు రాష్ట్రం రెండుగా విడిపోయాక కూడా వాటి స్వరూప స్వభావాలు మారలేదు. పిల్లల పేరు చెప్పి కొందరు పందికొక్కుల్లా బలుస్తున్నారు. వార్డెన్లు భయం లేకుండా ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. అన్నింటికి మించి సంక్షేమ హాస్టళ్లో కాలం వెళ్లదీస్తున్న పిల్లల జీవితం ఎప్పుడు ఎలా ముగుస్తుందో తెలియడం లేదు. అమ్మాయిలైతే బలవంతపు అత్యాచారాలకు గురవుతున్నారు. ఇదో రకమైన హింస. ఇందులో బయటకు వచ్చే కేసులు కొన్ని మాత్రమే. ఇకపోతే సరైన ఆహారం ఉండదు. సరైన వసతి ఉండదు. నాసిరకం ఆహారంతో వాంతులు విరేచనాలతో ఆస్పత్రి పాలు కావడం, అందులో కొందరు మృత్యువాత పడడం... తలంలిదండరులకు క్షోభ మిగల్చడం అన్నది భేతాళ కథల్లా సాగుతున్నాయి. ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ హాస్టళు అధ్వాన్నంగా ఉన్నాయి. హాస్టళ్లలో ఉండే పిల్లలను పురుగుల్లా చూస్తున్నారు. ఎలాంటి రక్షణ ఉండదు. తల్లిదండ్రులకు దూరంగా ఇక్కడ ఇంత తింటూ చదువుకుందామని వచ్చిన వారికి ఈసడింపులు షరామామూలే. పదేళ్లపాటు తెలంగాణను ఏలిన కల్వకుంట్ల కుటుంబం హాస్టళ్లను బాగుచేసివుంటే ఇవాళ జరుగుతున్న ఘోరాలు జరిగేవా అన్నది ఆలోచించాలి. కానీ వారు చేయలేదు. తమ కాలంలో జరిగిన అనర్థాలే ఇప్పుడూ జరుగుతున్నాయి. వీటిపై గగ్గోలు పెట్టడం కెటిఆర్, హరీష్ రావులకు అలవాటయ్యింది. ఎపిలో కూడా ఇంతకుమించి ఘటనలు జరుగుతున్నాయి. ఘనత వహించిన చంద్రబాబు పాలనలో కూడా వాటి రూపురేఖలు ఏమీ మారడం లేదు. విద్య,వైద్యానికి పెద్దపీట వేయాల్సిన పాలకులు ఓట్ బ్యాంకు రాజకీయాలతో డబ్బు వృధా చేసే పథకాలను మోస్తున్నారు. ఇకపోతే అక్షరాస్యతలో బాగా వెనుకబడిన గిరిజన ప్రాంతాలపై ప్రేమ ఒలకబోయడమే తప్ప నిజంగానే వారిని ఉద్ధరించే కార్యక్రమాలు శూన్యం. గిరిజన ప్రాంతాలలో అక్షరాస్యత పెంచాలనే లక్ష్యంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 46 గిరిజనులకు విద్య, రక్షణ, సదుపాయాలు కల్పించాలని పేర్కొంది. గిరిజనుల విద్య కోసం చేసిన కృషిని కూడా విస్మరించలేం. అయితే అది వారు స్వయంగా ఎదిగేలా చేయడం లేదన్నదే బాధ. ఈ క్రమంలో ఆశ్రమ, గురుకుల పాఠశాలలు, గిరిజన ప్రాథమిక పాఠశాలలను నెలకొల్పి అక్షరాస్యత కోసం, విద్య కోసం సంక్షేమ హాస్టళ్లను ఏర్పాటు చేసినా వాటిని బలోపేతం చేయడంలో ఇరు రాష్ట్రాల్లో పాలకులు విఫలం అయ్యారు. గిరిజనులకు విద్యను అందిస్తూ వారిని అన్ని విధాలా సామాజిక వివక్షతల నుంచి, దోపిడీ నుంచి రక్షించాల్సి ఉంది. వారు చదువుసంధ్య లేక కేవలం గూడేలకు పరిమితం కాకుండా చూడాలి. షెడ్యూలు ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాలను ప్రకటించింది. అయినా వారి గూడాలకు నేటికీ రోడ్డు లేదు. సరైన చదువు, వైద్యం లేదు. అనేక ప్రాంతాల్లో గిరిజన హాస్టళు బాలారిష్టాలతోనే కొనసాగుతున్నాయని ఆయా ప్రాంతాలలో జరిగే సంఘటనలే నిరూపిస్తున్నాయి. నేటికీ గిరిజన ప్రాంతాల నుండి ఆసుపత్రికి రావాలంటే డోలీ మోతలు చూస్తున్నాము. ఆ ప్రాంత ప్రజలపైగల బాధ్యతా రాహిత్యం విద్యార్థులు చదువుకునే సంక్షేమ గృహాలపై కూడా కొనసాగుతున్నది. ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్న పుడు తాగునీరు లేక, మరుగుదొడ్లు లేక రోగాల బారినపడి చనిపోయిన ఘటనలను చూశాం. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లోని కురుపాం మండల కేంద్రంలోగల గురుకుల బాలికల పాఠశాలలో జరిగిన ఘటన వరకు రాష్ట్రాన్ని కుదిపివేశాయి. ఇద్దరు బాలికలు చనిపోవడం, 138 మంది పచ్చ కామెర్లతో ఆసుపత్రిపాలు కావడం సంక్షేమ హాస్టళ్ల పట్ల ప్రభుత్వం ఏ విధంగా శ్రద్ధ చూపుతున్నదో అర్థం అవుతున్నది. క్వాంటం కంప్యూటింగ్, ఎఐ అంటూ నిత్యం ప్లలె వేస్తున్న చంద్రబాబు ఈ హాస్టల్ల దుస్తజతి తెలుసుకోక పోవడం దురదృష్టకరం. తెలుగు రాష్ట్రాల్లో గిరిజన సంక్షేమ హాస్టళ్లు ఎక్కువ శాతం సౌకర్యాల లేమితో కునారిల్లుతున్నాయి. బాలికల వసతి గృహాలు సరిపడినన్ని లేక అత్యంత దయనీయంగా వున్నాయి.. పాఠాలు బోధించడానికి, బాలికలు నిద్రించడానికి, సామానులు భద్రపరచడానికి, భోజనాలు చేయడానికి అన్నింటికీ ఒకటి రెండు గదులతో సరిపుచ్చు తున్నారు. చెప్పాలంటే గురుకులాలు సమస్యల నిలయాలుగా ఉన్నాయి. బాలికల ఆరోగ్య పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించేందుకు ఒక్క ఆశ్రమ పాఠశాలలో కూడా ఎ.ఎన్.ఎం లు లేరు. గురుకులాలలో ఉన్నప్పటికీ తగిన మందులు, సౌకర్యాలు కల్పించడంలేదు. ఆశ్రమ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు భయపడి ఆందోళనతో స్వంత డబ్బులతో ఆరోగ్య కార్యకర్తలను నియమించుకుంటున్నారు. రెండు దశాబ్దాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. పాలకులు మారుతున్నా పరిస్థితులు మారడం లేదు. వార్డెన్ పోస్టులు శాశ్వత ప్రాతిపదికన లేనందున ఉపాధ్యాయులే ఒకవైపు బోధన మరోవైపు, పిల్లల బాధ్యత చూడటం జరుగుతోంది. వైద్యపరమైన సేవలు అందించడానికి సిబ్బంది లోపం కూడా విద్యార్థులకు శాపంగా మారుతున్నది. విద్యార్థుల అనారోగ్య పరిస్థితులలో మెడికల్ ఖర్చు భరించేందుకు తగిన నిధిని సమకూర్చడం లేదు. సంక్షేమ హాస్టళ్లలో చిన్నపిల్లల ఆలనా పాలన చూసే ఆయాలు గాని, టీచర్లు గాని ప్రత్యేకంగా లేకపోవడం వలన పిల్లల మానసిక, శారీరక, విద్యాపరమైన అంశాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది...!

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణదారులకు షాక్!?

## లబ్ధిదారులకు చెల్లించే మొత్తంలో కోత..?!

కరీంనగర్ : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణదారులకు ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఇండ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు దశల వారీగా చెల్లించే మొత్తంలో ప్రభుత్వం కోత పెట్టింది. స్లాబ్ వేసిన అనంతరం చెల్లించాల్సిన రూ.2లక్షల మొత్తంలో నుంచి రూ.60వేలు కోత పెడుతున్నట్లు ప్రకటించింది. రూ.1.40లక్షలు మాత్రమే లబ్ధిదారుల ఖాతాల్లో జమచేస్తామంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. మిగతా మొత్తాన్ని ఉపాధి హామీ, మరుగుదొడ్ల నిర్మాణం కింద చూపేందుకు నిర్ణయం తీసుకోవటం పట్ల లబ్దిదారు ల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. అప్పో సప్పో చేసి తెచ్చిన సొమ్ముతో స్లాబ్ వేస్తే ప్రభుత్వం ఇచ్చిన అనంతరం తిరిగి అప్పు చెల్లించవచ్చనే ధీమాతో ఉన్న లబ్ధిదారులు మంత్రి ప్రకటనతో అవాక్కవుతున్నారు. ముందు చెప్పేదొకటి.. ఆనంతరం ఆచరణ మరోలా ఉంటుండటంతో ఇంటి నిర్మాణానికి అందించే రూ.5లక్షలు పూర్తిస్థాయిలో ఖాతాలో జమచేస్తారా? లేదా? అనే అయోమయం నిర్మాణదారుల్లో నెలకొన్నది. కేంద్రం నుంచి విడుదలయ్యే నిధులు కాకుండా తామే సొంతంగా రూ.5లక్షలు అందిస్తున్నట్లుగా చెప్పుకున్న రాష్ట్ర ప్రభుత్వం తాజాగా వ్యవహరిస్తున్న తీరుపై ఆక్షేపణల వెల్లువ సాగుతోంది. ఇంటి నిర్మాణానికి, ఉపాధి హామీ పనికి లింకు పెట్టడంపై అనేక మంది లబ్దిదారులు మండిపడుతున్నారు. జాబ్‌కార్డుల్లేని వారందరికీ ఎలా బిల్లులు చెల్లిస్తారని ప్రశ్నిస్తున్నారు. కరీంనగర్ జిల్లాలో ఇండ్ల నిర్మాణం చేపట్టిన వారిలో సగానికి పైగా మందికి జాబ్ కార్డులు లేవు. ఉన్న వారికి కూడా రూ.60వేలు జమ అయ్యే పరిస్థితులు లేవని గణాంకాల ద్వారా స్పష్టమవుతోంది. ఉపాధి కార్డులున్న వారికి 90 రోజుల పనిదినాలు లెక్కించి నగదు అందజేస్తామని చెప్పినా.. రోజుకు రూ. 307 చొప్పున మూడు నెలలకు రూ.27,690 జమచేయనున్నారు. అలాగే, వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణానికి స్వచ్ఛభారత్ మిషన్ పథకంలో భాగంగా రూ.12వేలు విడుదల కానుండగా, ఈమొత్తం కలిపితే రూ.39,630 మాత్రమే లబ్ధిదారుల ఖాతాల్లోకి వెళ్ళనున్నాయి. మరో రూ. 20,970 లబ్ధిదారుకు చెల్లించాల్సి ఉంటుంది. ఆ మొత్తం ఎలా జమచేస్తారనే దానిపై ప్రభుత్వం ఇంకా స్పష్టత ఇవ్వకపోవటంతో వారిలో ఆందోళన వ్యక్తమవుతోంది. అష్టకష్టాలు పడి ఇందిరమ్మ ఇల్లు దక్కించుకుని నిర్మాణం మొదలుపెడితే ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు తమను మరింత అప్పుల్లోకి నెట్టే సూచనలే అధికంగా కనిపిస్తున్నాయనే ఆవేదన వారి నుంచి వ్యక్తమవుతున్నది. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 11,123 మందికి ఇండ్లు మంజూరు కాగా, వీటిలో 1,176 మంది సకాలంలో ముగ్గుపోయకపోవటం తో వాటిని అధికారులు రద్దు చేశారు. 9,947 ఇండ్ల గ్రౌండింగ్ పూర్తికాగా, వీటిలో 4,679 ఇండ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. 1,886 ఇండ్లు బేస్మెంట్ లెవల్లో, 1,327 రూఫ్ లెవల్లో, 1,466 ఇండ్లు స్లాబు పూర్తయి ఉన్నాయి. వీటిలో 1,238 మందికి మాత్రమే ఇప్పటివరకు మూడో విడతగా చెల్లించాల్సిన రూ.2లక్షల మొత్తం ఖాతాల్లో జమ అయినట్లు తెలుస్తోంది. మిగతా వారికి రూ.1.40 లక్షలు మాత్రమే చెల్లించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎంపికై నిర్మాణ పనులు ప్రారంభించిన వారికి దశల వారీగా రూ.5లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. అధికారులు సూచించే మ్యాపు మేరకు పునాదులు తీసి, బేస్మెంట్ నిర్మించుకున్న ఆనంతరం రూ లక్ష, దర్వాజలు, కిటికీలతో బీము లెవల్ గోడలు రాగానే మరో రూ.లక్ష, స్లాబు వేసిన అనంతరం రూ.2లక్షలు, ప్లాస్టరింగ్, లావెట్రిన్లు పూర్తి కాగానే చివరి విడతగా రూ.లక్ష లబ్ధిదారుల ఖాతాలో జయచేయాల్సి ఉంటుంది. అయితే, స్లాబు అనంతరం చెల్లించాల్సిన రూ.2లక్షల నుంచి రూ.60వేలు కోత పెట్టడమే కాకుండా ఆమొత్తాన్ని



చెల్లించేవిధానంపై కూడా పూర్తి క్లారిటీ లేదు. దీంతో, ముందుగా ప్రకటించిన మేరకు రూ.5 లక్షల చెల్లింపుపై అనుమానాలు వ్యక్తమవుతుండగా, ముందు ముందు ఇంకేమి కోతలు పెడుతుందోననే భయం లబ్దిదారుల నుంచి వ్యక్తమవుతున్నది.

**లబ్ధిదారులకు రూ.5లక్షలు చెల్లిస్తాం..:** జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇంటినిర్మాణం చేపట్టిన లబ్ధిదారులకు ప్రకటించిన రూ.5 లక్షల మొత్తాన్ని ప్రభుత్వం చెల్లిస్తుందని హౌసింగ్ పీడీ శ్రీనివాస్ అన్నారు. ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం నుంచి స్పష్టమైన మార్గదర్శకాలు రాగానే స్లాబు వేసిన అనంతరం చెల్లించాల్సిన మొత్తంలో రూ.60వేలు ఉపాధి హామీ, స్వచ్ఛ భారత్ మిషన్ పథకాల కింద వారి ఖాతాల్లో జమచేస్తామని చెప్పారు. ప్రభుత్వం ముందుగా ప్రకటించినట్లు స్లాబు వేసిన తర్వాత రూ.2లక్షలు చెల్లించాలని చిగురుమామిడి మండలానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు. అప్పు తెచ్చి ఇంటి పనులు కొనసాగిస్తున్నామన్నారు. బిల్లు వచ్చిన అనంతరం తిరిగి చెల్లించవచ్చనే ధీమాతో తాము అప్పు తెస్తే, ఉపాధి హామీ పనులు, వ్యక్తిగత మరుగుదొడ్ల కింద చూపటం సరైన విధానం కాదని మండిపడుతున్నారు. ఆరూ.60వేలు తమ ఖాతాల్లో జమచేస్తే ప్లాస్టరింగ్‌తో పాటు మిగిలిపోయిన పనులు కూడా చేసుకునే అవకాశముంటుందని చెప్పారు. ప్రభుత్వం ఈ దిశగా ఆలోచించాలని కోరుతున్నారు.

# పుట్టిన ఊరే ప్రాధాన్యం... సర్పంచ్ రేస్‌లో ఎస్ఐ వెంకటేశ్వర్లు



కోదాడ ప్రతినిధి, నవంబర్ 29 (సూర్యసేన) : ప్రజలకు మరింత చేరువ కావాలని, పుట్టిన ఊరిని ముందుకు తీసుకెళ్లాలన్న తపనతో కోదాడ టౌన్ ఎస్ఐ పులి వెంకటేశ్వర్లు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇంకా ఐదు నెలల సర్వీస్ మిగిలి ఉండగానే స్వచ్ఛంద పదవీ విరమణ (వీఆర్ఎస్)కు దరఖాస్తు చేసి, స్వగ్రామమైన గుడిబండ సర్పంచ్ పదవికి పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. కోదాడ టౌన్ ఎస్ఐ గా విధులు నిర్వర్తిస్తున్న పులి వెంకటేశ్వర్లు శనివారం స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకున్నారు. సామాన్య కుటుంబం నుంచి ఎదిగిన వెంకటేశ్వర్లు 1989లో పోలీసు విభాగంలో కానిస్టేబుల్‌గా చేరి క్రమంగా పదోన్నతులు సాధించి సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా ఎదిగారు. ప్రస్తుతం కోదాడ టౌన్ ఎస్ఐగా సేవలందిస్తున్న ఆయన, గ్రామ అభివృద్ధిలో ప్రత్యక్ష పాత్ర పోషించాలని నిర్ణయించి ఉద్యోగాన్ని వదిలేసి రాజకీయ రంగప్రవేశానికి సిద్ధమయ్యారు. పుట్టిన ఊరికి సేవ చేయడమే నా ధ్యేయం. గుడిబండ సమస్యలన్నింటిపై నాకు పూర్తి అవగాహన ఉంది. ప్రజల ఆశీస్సులు, గ్రామ పెద్దల సహకారం ఉంటే గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తాను అని వెంకటేశ్వర్లు తెలిపారు. ఎస్సీ జనరల్ రిజర్వేషన్‌గా ఉన్న గుడిబండ పంచాయతీలో ఆయన పోటీ చేయడం గ్రామంలో ఉత్సాహాన్ని రేకెత్తించింది. వెంకటేశ్వర్ల నిర్ణయాన్ని పోలీస్ ఉన్నతాధికారులు, గ్రామ పెద్దలు, యువత ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. ఉద్యోగ భద్రత కంటే సేవే గొప్పదని నమ్మి గ్రామాభివృద్ధి కోసం ముందుకుసాగుతున్న ఆయన నిర్ణయం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. గుడిబండ గ్రామం ప్రధాన పంచాయతీగా 4,486 జనాభా, 3,813 మంది ఓటర్లుతో 12 వార్డులను కలిగి ఉంది. ఆదివారం సర్పంచ్ నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది.

# కర్ల రాజేష్ కుటుంబాన్ని పరామర్శించిన మాదిగ లాయర్స్ ఫెడరేషన్..



కోదాడ ప్రతినిధి, నవంబర్ 29 (సూర్యసేన) : కోదాడ పట్టణంలో ఇటీవల అనుమానస్పదంగా మృతి చెందిన కర్ల రాజేష్ కుటుంబాన్ని జాతీయ మాదిగ లాయర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు భైరపాక జయకర్, మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు వీరదాసు వెంకటరత్నం మాదిగ, లాయర్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏర్పుల వీరేష్ కుమార్ లు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు కర్ల రాజేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాజేష్ తల్లి లలితతో మాట్లాడి రాజేష్ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో కర్ల రాజేష్ మృతిపట్ల రాజేష్ కుటుంబ సభ్యులతో వివరాలను అడిగి తెలుసుకున్నామని, రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు మాదిగ లాయర్స్ అందరూ రాజేష్ కుటుంబానికి అండగా నిలిచి వారి తరఫున న్యాయం జరిగేంత వరకు పోరాడతామని ఈ సందర్భంగా తెలిపారు.

రాజేష్ మృతికి కారణమైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వారి వెంట మాదిగ లాయర్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన అధికార ప్రతినిధి దప్పు మల్లయ్య, దావీదు, మోష, విశ్వనాథ్, కాశెట్టి కుమార్, సిద్దు, మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు ఏపూరి రాజు మాదిగ, యలమర్తి రాము మాదిగ, కొండపల్లి ఆంజనేయులు,వడ్డేపల్లి కోటేష్, ఏపూరి సత్యరాజు,కుక్కల కృష్ణ , బచ్చలకూరి వెంకన్న, మేరిగా రామారావు, సోమపంగు సురేష్, జంగంపల్లి శ్రీను, పాముల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



కోదాడ/కోదాడ రూరల్, నవంబర్ 29 (సూర్యసేన) : కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందిన ఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. కోదాడ రూరల్ ఎస్ఐ గోపాల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గణపవరం గ్రామానికి చెందిన షేక్ జానీ పాషా (24) తన సొంత పనిమీద మోటారు సైకిల్‌పై కోదాడవైపు బయలుదేరాడు. రాత్రి సుమారు 9 గంటల సమయంలో గుడిబండ శివారుకు చేరుకున్న వేళ ప్రమాదం జరిగింది. రోడ్డుమీద ఎటువంటి ఇండికేటర్లు, సూచికలు లేకుండా ట్రాక్టర్‌ను నిలిపివేసిన డ్రైవర్ అమ్మనబోయిన నవీన్.. చీకటిలో ట్రాక్టర్ ట్రయిలర్‌ను గుర్తించలేక జానీ పాషా బైక్ ఢీకొట్టడంతో తీవ్ర రక్తగాయాలతో అక్కడికక్కడే మరణించినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి తండ్రి షేక్ మౌలానా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఈ సందర్భంలో ఎస్ఐ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ట్రాక్టర్లు, ట్రయిలర్ల వెనుభాగంలో రాత్రివేళల్లో స్పష్టంగా కనిపించే విధంగా రేడియం స్టిక్కర్లు తప్పనిసరిగా అమర్చుకోవాలీ, ద్విచక్రవాహనదారులు హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని తెలిపారు.

# రాయినిగూడెంలో నిక్షయ్ శిబిరం

**– 65 మందికి ఉచిత ఎక్స్–రే పరీక్షలు**

గరిడేపల్లి ప్రతినిధి, నవంబర్ 29 (సూర్య సేన) : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గరిడేపల్లి ఆధ్వర్యంలో రాయినిగూడెం గ్రామంలో శనివారం నిక్షయ్ శివిర్ ఎక్స్%–%రే క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డా. వి. నరేష్ మాట్లాడుతూ, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారితో పాటు మద్యపానం, ధూమపానం చేసే, ప్రస్తుతం మందులు వాడుతున్నవారి కాంటాక్టులను ముందస్తుగా గుర్తించే కార్యక్రమంలో భాగంగా 65 మందికి ఎక్స్%–%రే పరీక్షలు జరిపినట్లు తెలిపారు. క్షయ వ్యాధి లక్షణాలను ముందుగానే గుర్తించడం ఈ పరీక్షల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రెండు వారాలకుపైగా దగ్గు, జ్వరం, రక్తపు సారికలు, బరువు తగ్గడం, ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉన్న వారంతా తప్పనిసరిగా తేమడ పరీక్ష చేయించుకోవాలని సూచించారు. తేమడ పరీక్షలో నిర్ధారణ కాకపోయినా ఎక్స్%–%రే ద్వారా క్షయ వ్యాధిని గుర్తించే అవకాశం ఉందని తెలిపారు. వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవడానికి పోషకాహారం తీసుకోవాలని ప్రజలకు సూచించిన ఆయన, క్షయ వ్యాధి గుర్తించిన వారికి ఆరోగ్య కేంద్రం తరఫున ఆరు నెలలు ఉచిత మందులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ సుష్మ, ఎన్. అంజయ్య గౌడ్, సాయి కుమార్, అశోక్, మమత, ఎక్స్%–%రే టెక్నీషియన్లు ప్రసాద్, మాధవరెడ్డి, కిరణ్, ఏఎన్ఎం రాజకుమారి, ఆశా కార్యకర్తలు సరిత, నాగమణి, రాంబాయి, సునీత, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులకు బ్రేక్....మద్యం అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు



– ఎన్నికల నిబంధనలపై ఎస్సై నరేష్ హెచ్చరిక

గరిడేపల్లి ప్రతినిధి, నవంబర్ 29 (సూర్య సేన) : ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్న నేపథ్యంలో గరిడేపల్లి మండలంలో చట్టవిరుద్ధ మద్యం విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని సబ్ ఇన్స్పెక్టర్ చలి కంటి నరేష్ స్పష్టం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన, బెల్ట్ షాపులు నిర్వహించడం, గోప్యంగా మద్యం అమ్మడం, నిల్వ ఉంచడం పూర్తిగా నిషేధించబడిందని హెచ్చరించారు. అధికారికంగా ఉన్న మద్యం షాపులు కూడా నిర్ణీత సమయాల్లోనే పనిచేయాలని, ఎన్నికల ప్రక్రియపై ప్రభావం చూపేలా ఏ విధమైన అక్రమ మద్యం సరఫరా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామాలు, వాడలు, కాలనీలు, ప్రధాన రహదారులపై నిఘా టీంలు క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేస్తున్నాయని చెప్పారు. ఎవరి దగ్గరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లు, అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు కనిపించిన వెంటనే కేసులు నమోదు చేసి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై నరేష్ హెచ్చరించారు. ఎన్నికల సమయంలో శాంతి భద్రత కాపాడడం అందరి బాధ్యతేనని, నిబంధనలు అతిక్రమించే వారిని వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# రాయినిగూడెంలో నిక్షయ్ శిబిరం 65 మందికి ఉచిత ఎక్స్-రే పరీక్షలు

గరిడేపల్లి ప్రతినిధి, నవంబర్ 29 (సూర్య సేన) : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గరిడేపల్లి ఆధ్వర్యంలో రాయినిగూడెం గ్రామంలో శనివారం నిక్షయ్ శివిర్ ఎక్స్%–%రే క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డా. వి. నరేష్ మాట్లాడుతూ, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారితో పాటు మద్యపానం, ధూమపానం చేసే, ప్రస్తుతం మందులు వాడుతున్నవారి కాంటాక్టులను ముందస్తుగా గుర్తించే కార్యక్రమంలో భాగంగా 65 మందికి ఎక్స్%–%రే పరీక్షలు జరిపినట్లు తెలిపారు. క్షయ వ్యాధి లక్షణాలను ముందుగానే గుర్తించడం ఈ పరీక్షల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రెండు వారాలకుపైగా దగ్గు, జ్వరం, రక్తపు సారికలు, బరువు తగ్గడం, ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉన్న వారంతా తప్పనిసరిగా తేమడ పరీక్ష చేయించుకోవాలని సూచించారు. తేమడ పరీక్షలో నిర్ధారణ కాకపోయినా ఎక్స్%–%రే ద్వారా క్షయ వ్యాధిని గుర్తించే అవకాశం ఉందని తెలిపారు. వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవడానికి పోషకాహారం తీసుకోవాలని ప్రజలకు సూచించిన ఆయన, క్షయ వ్యాధి గుర్తించిన వారికి ఆరోగ్య కేంద్రం తరఫున ఆరు నెలలు ఉచిత మందులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ సుష్మ, ఎన్. అంజయ్య గౌడ్, సాయి కుమార్, అశోక్, మమత, ఎక్స్%–%రే టెక్నీషియన్లు ప్రసాద్, మాధవరెడ్డి, కిరణ్, ఏఎన్ఎం రాజకుమారి, ఆశా కార్యకర్తలు సరిత, నాగమణి, రాంబాయి, సునీత, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



# బసవపున్నయ్యను టీడబ్ల్యూజేఎఫ్ జనరల్ సెక్రటరీగా పరిగనించొద్దు

**– టీడబ్ల్యూజేఎఫ్ నుంచి అతనిని తొలగించాం**

**– ప్రభుత్వానికి, అధికారులకు టీడబ్ల్యూజేఎఫ్ నేతల ఫిర్యాదు**



హైదరాబాద్, నవంబర్ 29 (సూర్య సేన) : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) నుంచి తొలగించబడిన బసవపున్నయ్యను ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా పరిగణించవద్దని పలువురు టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక సభ్యులు ప్రభుత్వానికి, అధికారులకు విజ్ఞప్తి చేశారు.

బసవపున్నయ్యను ఇటీవల సంఘం నుంచి శాశ్వతంగా తొలగించామని, అయినప్పటికీ అతను ఇంకా తాను ప్రధానకార్యదర్శినని చెప్పుకుంటున్నాడని ఆరోపించారు. ఈ మేరకు శనివారం ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, ఫెడరేషన్ కన్వీనింగ్ కమిటీ కో–కన్వీనర్లు వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్ తదితరులు రాష్ట్ర కార్మిక శాఖ కమీషనర్ కు, సంయుక్త కమీషనర్, రాష్ట్ర సమాచార పౌరసంబధాల శాఖ కమీషనర్ లకు, మీడియా అకాడెమీ కార్యదర్శి లకు ఫిర్యాదు పత్రాలను అందజేశారు. తమ సంఘానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న బసవపున్నయ్య చాలా రోజులుగా పలు అవకతవకలు,అక్రమాలకు సంఘం నియమ నిబంధనలకు వ్యతిరేకంగా చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు

పాల్పడుతున్నందున ఈనెల 15న రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ,కౌన్సిల్ సమావేశంలో అతనిని సంఘం నుండి తొలగించడం జరిగిందని చెప్పారు. సంఘం బైలా ప్రకారం రెండు సంవత్సరాలకు ఒక సారి రాష్ట్ర మహాసభ(జనరల్ బాడీ మీటింగ్), ఎన్నికలు జరగాల్సి ఉండగా, రాష్ట్ర కమిటీ కాలపరిమితి ముగిసిపోయి ఏడాది కావస్తున్నప్పటికి జనరల్ బాడీ మీటింగ్ పెట్టకుండా, ఎన్నికలు జరపకుండా జనరల్ సెక్రటరీ జాప్యం చేశారని, రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు ఐదారు నెలలుగా జనరల్ సెక్రటరీకి చాలా సార్లు చెప్పినప్పటికీ అతను పట్టించుకో లేదని అన్నారు. చివరికి గత సెప్టెంబర్ 22న జనరల్ సెక్రటరీకి అధ్యక్షుడు లిఖిత పూర్వక నోటీస్ పంపారని, ఆ నోటీసుకి జనరల్ సెక్రటరీ నుంచి ఎటువంటి సమాధానం రాలేదని, తిరిగి అక్టోబర్ 23న మరో లిఖిత పూర్వక నోటీసు పంపడం జరిగిందని, దానికి కూడా అతని నుంచి ఎలాంటి సమాధానం రాలేదని, చివరగా నవంబర్ 6న మూడోసారి లిఖిత పూర్వక నోటీసు పంపానని,అయినా అతను మొండికేయడంతో నవంబర్ 12న లీగల్ నోటీస్ పంపడం జరిగిందని తెలిపారు. పదేళ్లు జనరల్ సెక్రటరీగా కొనసాగిన బసవపున్నయ్య పూర్తిగా సంఘం వ్యతిరేక చర్యలకు పాల్పడడమే కాకుండా గత పదేళ్లుగా సంఘం ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన లెక్కలు చూపకుండా తప్పించుకునే ప్రయత్నం చేశారని వారు ఆరోపించారు. అందుకే అతనిపై క్రమశిక్షణ చర్యల కింద అతనిని సంఘం నుంచి శాశ్వతంగా తొలగించడం జరిగిందని, అదే విధంగా రాష్ట్ర కమిటీ కాలపరిమితి ముగిసినందున రాష్ట్ర కమిటీని పూర్తిగా రద్దు చేసి, రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. బసవపున్నయ్యకు టీడబ్ల్యూజే ఎఫ్ సంఘంతో ఎటువంటి సంబంధం లేదని, అతనిని ప్రధాన కార్యదర్శిగా గానీ, సంఘం సభ్యుడిగా గానీ పరిగణించవద్దని వారు ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయాలి



నల్లగొండ రూరల్, నవంబర్ 29 (సూర్య సేన) : ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికలలో ఏ చిన్న నిర్లక్ష్యానికి తావు లేకుండా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం ఆమె నల్లగొండ మండలంలోని దండం పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించారు. నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా ,నిష్పక్షపాతంగా ఉండేలా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని,అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నామినేషన్ దాఖలు చేసుకునే విధంగా అవసరమైన సహాయాన్ని అందించాలన్నారు.

ఏ ఫారం తప్పు లేకుండా పూర్తి చేయాలన్నారు. మొదటి విడత నామినేషన్ల స్వీకరణకు శనివారం చివరి గడువు అయినందున 5 గంటల లోపు నామినేషన్ కేంద్రంలోకి వచ్చిన వారికి అనుమతి ఇవ్వాలన్నారు. ఐదు గంటల తర్వాత ఎలాంటి నామినేషన్లనుమతించవద్దని,

నామినేషన్ల సందర్భంగా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని చెప్పారు. నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి ,ఎంపీడీవో యాకూబ్ నాయక్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

ముగిసిన మొదటి విడత నామినేషన్ల పర్వం ఈనెల 27 తో ప్రారంభమైన గ్రామ పంచాయతీల నామినేషన్ల పర్వం నల్లగొండ జిల్లా సర్పంచ్ మరియు వార్డు మెంబర్లు మొత్తం 6854, సూర్యాపేట జిల్లా సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లు 3180, భువనగిరి యాదాద్రి జిల్లా సర్పంచ్ మరియు వార్డు మెంబర్లు 2484 శనివారం నాటికి ముగిసింది. నేటి నుండి రెండవ విడత నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

# అక్కిరాజు వెంకట్రావు మృతి విశ్రాంత ఉద్యోగుల సంఘానికి తీరని లోటు



**– రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య**

కోదాడ ప్రతినిధి, నవంబర్ 29 (సూర్యసేన) : కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు మాజీ వ్యాయామ ఉపాధ్యాయుడు అక్కిరాజు వెంకట్రావు మృతి విశ్రాంత ఉద్యోగుల సంఘానికి తీరని లోటు అని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. శనివారం హైదరాబాదులో అక్కిరాజు వెంకట్రావు పార్థివదేహానికి సంఘ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా భవన నిర్మాణం తో పాటు సంఘ అభివృద్ధికి ఆయన విశేష సేవలు చేశారని ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించారు. కోదాడలో ఎక్కడ క్రీడలు జరిగిన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తన సొంత ఖర్చులతో క్రీడా సామాగ్రిని అందించేవారని ఆయన మృతి తమను ఎంతో కలచి వేసిందని అన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. అదేవిధంగా కోదాడ సంఘ కార్యాలయంలోనూ రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బొల్లు రాంబాబు, వేనేపల్లి శ్రీనివాసరావు, రంగారావు, పట్టాభి రెడ్డి, విద్యాసాగర్, పందిరి రఘు వరప్రసాద్, భ్రమరాంబ, మల్లంపల్లి వెంకటేశ్వరరావు, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# నేడే బ్రాహ్మణ కార్పొరేషన్ సాధన కమిటీ సమావేశం..!

**– రుద్రవీణ వి.బాలసుబ్రమణ్యం**

రంగారెడ్డి, నవంబర్ 29 (సూర్య సేన) : ఈ నెల 30వ తేదీ ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు బ్రాహ్మణ భవన్ బర్కత్ పురా లో బ్రాహ్మణ కార్పొరేషన్ సాధన కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బ్రాహ్మణ సంఘాల నాయకులు



కార్యక్రమానికి విచ్చేసి కార్యక్రమానికి జయప్రదం చేయాలని సీనియర్ జర్నలిస్ట్ రుద్రవీణ వి. బాలసుబ్రమణ్యం కోరారు. తెలంగాణ బ్రాహ్మణ కుటుంబాల సంక్షేమం విషయంలో మనకు ప్రత్యేక బ్రాహ్మణ కార్పొరేషన్ సాధించాలనే ఉద్దేశంతో కార్పొరేషన్ సాధన సమితి సమిష్టి కృషితో అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని కార్పొరేషన్ సాధించాలని బ్రాహ్మణ కార్పొరేషన్ సాధన కమిటీ ముఖ్య లక్షణంగా పెట్టుకుంది కనుక అన్ని సంఘాల సహకరించి బ్రాహ్మణ కార్పొరేషన్ సాధన కొరకుముందుకు వెళదామని అన్ని సంఘాల సహకారం బ్రాహ్మణ కార్పొరేషన్ సాధనకు ఉంటుందని ఈ విజయం మన అందరిదీ కావాలని, ఈ దీక్షలో ప్రతి సంఘం పాలు పంచుకోవాలని మీడియాకు తెలిపారు. ముఖ్యంగా మీడియా సహకారాన్ని తాము కోరుతున్నామని మీడియాలో ఉన్న ప్రతి బ్రాహ్మణ బంధువు బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు దిశగా మన కలాలకు పదును పెట్టాలని కోరారు.

# మాజీ సీఎం కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్షతోనే (దీక్షా దివస్) రాష్ట్ర ఏర్పాటుకు మలుపు



సూర్యాపేట టౌన్, నవంబరు 29, (సూర్య సేన) : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మాజీ సీఎం కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్ష (దీక్ష దివస్) తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మలుపు తిప్పిందని మాజీ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. జిల్లాకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన దీక్షా దివస్ లో మాట్లాడారు. దీక్ష దివస్ తోనే అప్పటి కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి తెలంగాణ ఏర్పాటు ప్రకటన చేసింద న్నారు. తెలంగాణ నుంచి హైదరాబాద్ను వేరు చేసేందుకు అప్పుడు కొంత మంది కుట్ర పన్నారని, ఆ కుట్రలను కేసీఆర్ తిప్పికొట్టారని గుర్తుచేశారు. తెలంగాణ అంటే గిట్టనోళ్లు తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీస్తున్నారని విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మాజీ సీఎం కేసీఆర్ అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, మాజీ జడ్పీ చైర్పర్సన్ గుజ్జ దీపికాయుగంధర్రావు, హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహ్మారెడ్డి మాట్లాడారు. ఎవరెన్ని కుయుక్తులు పన్నిన రాష్ట్రాన్ని సాధించేవరకు తెలంగాణ ప్రజలందరినీ కూడగట్టి తెలంగాణ సాధన కోసం 14ఏళ్ల పాటు అలుపెరగని పోరాటం చేశారన్నారు. కార్యక్రమం లో పార్టీ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్రావు, వై. వెంకటేశ్వర్లు, గోపగాని వెంకటనారాయణగౌడ్, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, పెరుమాళ్ల అన్నపూర్ణ, పుట్టా కిశోర్ కుమార్, సవరాల సత్యనారాయణ, జీడి భిక్షం, కక్కిరేణి నాగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే బ్రాహ్మణ అఫీషియల్ అండప్రొఫెషనల్స్ వెల్ఫేర్ & అసోసియేషన్ వెల్ఫేర్ ట్రస్ట్ ఉమ్మడి నల్లగొండ జిల్లా సమావేశాన్ని విజయవంతం చేయండి



– పోచంపల్లిరమణారావు

రంగారెడ్డి, నవంబర్ 29 (సూర్య సేన) : నేడు (ఆదివారం) జరిగే బ్రాహ్మణ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని మన బ్రాహ్మణ సంఘ నాయకులందరూ వచ్చి తమ అభిప్రాయాన్ని వెలుబుచాలని భవిష్యత్తులో రాజకీయపరంగా మనకు రావలసిన వాట మనకు ఉండాలని అడగంధి అమ్మ అయినాపెట్టదంటారు. మన హక్కులకైపోరాటం చేయాలని మీరందరూ కలిసి ముందుకు రావాలని కోరుకుంటూ. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్న బోపపొలిటికల్ కన్వీనర్ యమునా పాఠక్, ఎమ్మెల్సీ వాణిదేవి, భోపా ప్రెసిడెంట్ బి.ఆర్.వి సుశీల్ కుమార్, భోపాజనరల్ సెక్రెటరీ డాక్టర్ వింజమూరు సుధాకర్, బిఆర్ఎస్ నాయకులు దేవి ప్రసాద్ రావు, పూర్వ ఎంపీ సముద్రాల వేణుగోపాల చారి, డాక్టర్ కోట నీలిమ, రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులుచకిలం అనిల్ కుమార్, కాంగ్రెసు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చకిలం రాజేశ్వరరావు, పీవీ నరసింహారావు మనవడు బిజెపి నాయకులు సుభాష్ , నల్లగొండ జిల్లా బిజెపి నాయకురాలు నేవర్స్ నీరజ, ఇట్టి కార్యక్రమానికి కన్వీనర్ కొలనుపాక రవికుమార్, కో– కన్వీనర్ మంత్రవాదిశ్రవణ్ కుమార్ ఉద్యోగ సంఘ నాయకులు. కో కన్వీనర్ నేవర్స్ అభిలాష్. అధిక సంఖ్యలో బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొనాలని ఒక పత్రిక ప్రకటనలు తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు , పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఇంకా ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవులపల్లి రంగారావు రాష్ట్ర సహాయ కార్యదర్శి అక్కిరాజు దుర్గాప్రసాద్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గూడ జయరాం గాదె జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించేది పుడమి నాయకులే...

– మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రొపెసర్ డా. నవీన్ రావు

సూర్యాపేట టౌన్, నవంబర్ 29, (సూర్య సేన) : పట్టణం లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పర్యావరణ కార్యక్రమాలను సందర్శించడానికి మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎమ్మెస్ డబ్ల్యూ స్టూడెంట్స్ నల్గొండ వారు ప్రొపెసర్ డా. నవీన్ రావు ఆధ్వర్యంలో డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్, నాబార్డ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాం లో భాగంగా పర్యావరణ కార్యక్రమాలు మెడిసినల్ గార్డెన్, కిచెన్ గార్డెన్, కంపోస్ట్ పిట్, వాటర్ హార్వెస్టింగ్ పిట్ ల గురించి పుడమి నాయకుల ద్వారా తెలుసుకొని భవిష్యత్ తరాలకు ఏ విధంగా ఉపయోగపడతాయని పుడమి నాయకులు వివరించారు.

డాక్టర్ నవీన్ రావు మాట్లాడుతూ పాఠ్యాంశాల ఉపాధ్యాయ బృందం, ఎంగ్ ఎర్త్ లీడర్స్ తో వారి యొక్క అనుభవాలను పంచుకోవడం అభినందనీయమని,భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించేది పుడమి నాయకులే అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ విద్యార్థి విద్యార్థులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు సి జి ఆర్ బృందం, పుడమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు శాఖలో సుదీర్ఘకాలం సేవలు అందించడం అభినందనీయం



–జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపిఎస్

సూర్యాపేట క్రైమ్, నవంబర్ 29 (సూర్య సేన) : జిల్లాలో స్పెషల్ బ్రాంచ్ నందు పని చేస్తున్న ఎస్ఐ పులి వెంకటేశ్వర్లు, ఆత్మకూరు పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ జానకిరాములు, డిసిఆర్బి ఏఎస్ఐ కృష్ణారెడ్డి, ఏఎస్ఐ ఇస్మాయిల్ శనివారం ఉద్యోగవిరమణ పొందినారు. వీరిలో పులి వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, ఇస్మాయిల్ స్వచ్ఛంద పదవి విరమణ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగవిరణ పొందుతున్న పోలీసు అధికారులను వారిని కుటుంబ సభ్యుల, స్నేహితుల సమక్షంలో జిల్లా పోలీస్ కార్యలయంలో ఎస్పి కె.నరసింహ ఐపిఎస్ ఘనంగా సన్మానించారు, ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీసు డిపార్ట్మెంట్ నందు సుదీర్ఘకాలం సేవలు అందించడం గొప్పవిషయం అని, అభినందనీయని వారి సేవలను ఎస్పి అభినందించారు, క్లిష్టమైన పోలీసు ఉద్యోగ విధుల నిర్వహణలో గృహిణిగా భర్తకు సహాయ సహకారాలు అందించడంలో భార్య సేవలు విలువైనవి అన్నారు. ఇంటిని, పిల్లలను ప్రయోజకులను చేయడంలో బార్య పాత్ర కీలమైనది అన్నారు. జీవిత ప్రయాణంలో సంపూర్ణ సంతోషకరమైన ఉన్నత కుటుంబాన్ని ఏర్పాటు చేసుకున్నారు అని కొనియాడారు. ఈ ఉద్యోవిరమణ అనంతరము వారి కుటుంబ సభ్యుల అందరితో సుఖ సంతోషలతో గడపాలని అని, ప్రజా సేవలో పాల్గొనాలని కోరుకుంటున్నామని తెలిపినారు. రిటైర్మెంట్ అనేది వయస్సు కే కానీ మనసుకు కాదు నచ్చిన పనిలో కృషి చేయాలని అన్నారు. అధికారులు, తోటి ఉద్యోగులు, స్నేహితులు బంధువులు మాట్లాడుతూ విధులలో అంకితభావంతో, బాధ్యతతో పని చేసేవారనీ, కష్టపడే తత్వం కలవారని, అధికారులకు, క్రిందిస్తాయి సిబ్బందితో కలుపుకుని పోయేవారని తెలిపినారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులు మాట్లాడుతూ తోటి ఉద్యోగుల, ఉన్నతాధికారుల సహకారంతో, కుటుంబ సభ్యులు, స్నేహితుల సహకారంతో విలువైన పోలీస్ సేవలను అందించానని బావోద్యోగానికి గురైయ్యారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, ఏఆర్ అధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, ఏఆర్ డిఎస్పీ నరసింహా చారి, అడ్మినిస్ట్రేషన్ అధికారి మంజు భార్గవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్సై రామచందర్, కుటుంభం సభ్యులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాస్థాయి అస్మిత లీగ్ అథ్లెటిక్స్ పోటీలు

సూర్యాపేట టౌన్, నవంబర్ 29 (సూర్య సేన) : క్షేత్రస్థాయిలో అథ్లెటిక్స్లో ఉత్తమ బాలికలను గుర్తించడం కోసం సూర్యాపేట స్థాయిలో అస్మిత లీగ్ అథ్లెటిక్స్ పోటీలను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఖేలో ఇండియా, తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్

ఆధ్వర్యంలో సంయుక్తంగా సూర్యాపేట జిల్లాస్థాయి అస్మిత లీగ్ అథ్లెటిక్స్ పోటీలను 30-11-2025 స్థానిక డిగ్రీ కళాశాల స్టేడియం నందు 14 మరియు 16 సంవత్సరాల బాలికలకు అథ్లెటిక్ పోటీలు ఉదయం 9:30 నిర్వహిస్తున్నామని సూర్యాపేట జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్సెక్రటరీ గడ్డం వెంకటేశ్వర్లు తెలిపారు. పూర్తి వివరాలకు గడ్డం వెంకటేశ్వర్లు 09178693064560 ను సంప్రదించగలరు.

## బిఎస్పి పార్టీతోనే గ్రామ అభివృద్ధి సాధ్యం...

– కొమ్ము జయరాజ్.

తుంగతుర్తి ప్రతినిధి, నవంబర్ 29 (సూర్య సేన) : బహుజన



సావరాజ్ వాది పార్టీ తో నే బహుజనులకు రాజ్యాధికారం అందుతుందని ఆపార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షులు కొమ్ము జయరాజ్ అన్నారు.శనివారం మండల పరిధిలోని అన్నారం గ్రామం నుండి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసి మాట్లాడారు.తెలంగాణలో నియంతపాలన కొనసాగుతుందని ఎంతోమంది విద్యార్థుల బలిధానాలతో సాధించుకున్న స్వరాష్ట్రంలో ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారన్నారు.నీళ్ళు నిధులు నియామకాలు ఎమయ్యాయన్నారు.రాష్ట్రంలో అణగారిన వర్గాల హక్కులకోసం బి ఎస్ పి నిరంతరం పోరాటం చేస్తుందన్నారు.రానున్న రోజుల్లో తెలంగాణలో బహుజన జెండా ఎగరవేస్తామన్నారు.గ్రామ అభివృద్ధి కోసం తనని గెలిపించాలని కోరారు.

## పల్లె బిడ్డ నుంచి ఓయూ పీహెచ్డీ వరకు దళిత కుటుంబానికి గర్వకారణమైన నెమ్మాది జ్యోతి

గరిడేపల్లి ప్రతినిధి, నవంబర్ 29 (సూర్య సేన) : గరిడేపల్లి మండలంకల్మలచెరువు గ్రామానికి చెందిన నెమ్మాది జ్యోతి ప్రతిభకు,



పట్టుదలకు నిలువెత్తు నిదర్శనగా ఉస్మానియా యూనివర్సిటీలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్లో పీహెచ్డీ పూర్తి చేసి అద్భుత విజయాన్ని నమోదు చేశారు. అమరవరపు శివయ్య%-%జానమ్మ దంపతుల పెద్ద కుమారుడు అమరవరపు రవి భార్య అయిన జ్యోతి, ప్రొఫెసర్ మంజుల పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. దారిద్ర్యంతో పోరాడుతూ, ఎన్నో కష్టాలను ఛేదిస్తూ, "చదువుతోనే ఆత్మగౌరవం%శా% ఆత్మగౌరవంతోనే బానిసత్వం అంతం" అని అంబేద్కర్ భావజాలాన్ని జీవనోపాయంగా మార్చుకున్న ఆమె, ఉన్నత విద్యను అభ్యసించాలన్న సంకల్పంతో ముందుకు సాగి ప్రతిభతో మరెందరికో ఆదర్శంగా నిలిచారు. ఒకప్పుడు చదువులకే దూరంగా ఉన్న వర్గాలు నేడు విశ్వవిద్యాలయాలను చేరుకుంటున్న ఉదాహరణగా జ్యోతి నిలిచారని గ్రామస్థులు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు

నల్గొండ, నవంబర్ 29 (సూర్య సేన): గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న దృష్ట్యా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 17 వరకు గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని అప్పటివరకు ప్రజావాణి కార్యక్రమం ఉండదని, అందువలన జిల్లా ప్రజలు



ఈ విషయాన్ని గమనించి ఫిర్యాదులు సమర్పించేందుకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు.

# కల్లుగీత వృత్తిని ఆధునికరించాలి

- – నీరాను ప్రభుత్వమే ప్రచారం చేయాలి
- – కుల, మతాల మధ్యపై చిచ్చు పెడుతున్న బిజెపి...
- – కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రతినిధుల మహాసభను ప్రారంభించిన ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి






సూర్యాపేట, నవంబర్ 29 (సూర్య సేన) : కల్లు గీత వృత్తిని ఆధునికరించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంతటి విజయ్ ఫంక్షన్ హాల్( వర్ధిల్లి బుచ్చి రాములు నగర్ లో ) జరిగిన కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభలను ఆమె ప్రారంభించి మాట్లాడుతూ వృత్తిని ఆధునికరించి, నీరా తాటి, ఈత ఉత్పత్తులను ప్రోత్సహించి యువతి, యువకులకు ఉపాధి కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న నేటికీ కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పేరుతో తాటి, ఈత చెట్లను నరికి వేయడం మూలంగా గీత వృత్తి రోజురోజుకు అంతరిస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బహుళ జాతి సంస్థల లాభాల కోసం పనిచేస్తున్నాయని విమర్శించారు. ఎన్నో పోషక విలువలు ఉన్న కల్లును ప్రచారం చేయకుండా బడా వ్యాపార వర్గాల ప్రయోజనాల కోసం పాలకులు పనిచేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యం ను ఆదాయ వనరుగా చూస్తూ విచ్చలవిడిగా మద్యానికి పర్మిషన్ ఇవ్వడం మూలంగా ఆ మద్యానికి బానిసై లక్షలాది కుటుంబాలు మృత్యువాతన పడుతున్నాయన్నారు. మద్యం వల్ల జరిగే నష్టాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రచారం చేయాలన్నారు. ఈ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఐక్యంగా ఉన్న ప్రజల మధ్య కుల, మత చిచ్చు పెడుతూ ఐక్యంగా ఉన్న దేశ ప్రజలలో అశాంతిని నెలకుతుందన్నారు. రాజ్యాంగం మీద దాడి, జర్నలిస్టుల మీద దాడి, ప్రశ్నించే గొంతుల మీద దాడి జరుగుతుందన్నారు. కల్తీ కల్లు పేరుతో ఎన్నో ప్రయోజనాలు ఉన్న కల్లుగీత వృత్తికి నష్టం కలిగించే చర్యలకు పాలకులు పాల్పడుతున్నారని ఆరోపించారు. కేంద్రంలో బిజెపి సర్కారు మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత గీతా కార్మికుల సంక్షేమం కోసం ఏ ఒక్క పథకం ప్రవేశపెట్టలేదన్నారు. దేశీయ వస్తువులను వాడండి అని ప్రధాని మోడీ చెబుతూ ప్రకృతి పానీయం నీరా, కల్లును ఎందుకు ప్రోత్సహించడం లేదని ప్రశ్నించారు. సాఫ్ట్ డ్రింకులను ఉత్పత్తి చేసే బడా కార్పొరేట్ కంపెనీలు కోట్లాది రూపాయలు ప్రజల నుండి దండుకుంటున్నాయని విమర్శించారు. వీరికి మాత్రం ప్రభుత్వం నుండి ప్రోత్సాహం లభిస్తుంది కానీ కల్లు వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న నిరుపేద కలిగిత కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. భూమి, భుక్తి, విముక్తికై జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పురిటి గడ్డ సూర్యాపేటలో కల్లుగీతకార్మిక సంఘం రాష్ట్ర నాలుగవ మహాసభలు జరుపుకోవడం స్ఫూర్తిదాయక%శీ% అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో దున్నేవాడికి భూమి, గీసే వాడికే చెట్టు అనే నినాదం ఆనాడే పుట్టిందన్నారు. తమ హక్కుల సాధన కోసం కల్లుగీత కార్మిక సంఘం నాయకత్వం ఐక్యంగా ఉద్యమించాలని అప్పుడే కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయి అన్నారు.




కల్లుగీత వృత్తి చేసే వారందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలి.

కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు

తెలంగాణ రాష్ట్రంలో కోటికి పైగా తాటి ఈత చెట్లు ఉన్నాయని, దీని ఆధారంగా రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు జీవిస్తున్నాయని వీరికి కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర 4 మహాసభలో కార్యదర్శి నివేదిక ప్రవేశ పెడుతూ ఆయన మాట్లాడుతూ లక్షలాదిమందికి ఉపాధి కల్పిస్తున్న కల్లుగీత వృత్తికి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ప్రణాళికలు రూపొందించాలన్నారు. రాష్ట్రంలో కల్లుగీత సొసైటీలలో 2,23,000ల మంది గీతా కార్మికులు ఉన్నారన్నారు. 4000 సొసైటీలు, 3600 టి ఎఫ్ టి లు ఉన్నాయని చెప్పారు. కల్లుగీత వృత్తిలో ఉపాధి, ఆధునీకరణ పద్ధతులు అవలంబించడం కోసం టాడి కార్పొరేషన్ ఉన్నప్పటికీ దాని కృషి నామమాత్రంగా ఉందని విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్ లో కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం 60,70 కోట్లు మాత్రమే కేటాయించి,25,30 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణ కు ఇటీవల కాటమయ్య రక్షణ కవచం పంపిణీ చేపట్టి సంవత్సరం దాటినప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా కేవలం 20,000 మందికి మాత్రమే కాటమయ్య రక్షణ కవచం ఇచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో కల్లుగీత కార్మికులకు పెన్షన్ 4 వేలకు, ఎక్స్గ్రేషియా 10 లక్షల పెంచుతామని ఇచ్చిన హామీలు నీటి మూటలు గాని మిగిలిపోయాయని ఆరోపించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని నందనములో గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన నీరా, తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న నేటికీ ప్రారంభించ లేదన్నారు. 8 కోట్లు వెచ్చించి నిర్మించిన మిషనరీ తుక్కుబట్టి పోయిందన్నారు. హైదరాబాదులోని నెక్లెస్ రోడ్ లోని నీరా కేఫ్ ప్రభుత్వ విధానాల మూలంగా మూతబడిందని ఆందోళన వ్యక్తం చేశారు. 50 సంవత్సరాలు పైబడిన గీతా కార్మికుల పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకుంటే ఏండ్లు గడుస్తున్నా అతి గతి లేదన్నారు. గీత కార్మికులందరికీ బైకులు ఇస్తామని, గత ప్రభుత్వం ఆశ చూపించింది కానీ ఇవ్వలేదన్నారు. ఈ ప్రభుత్వం కూడా ఇస్తామని చెప్పింది తప్ప నేటికీ అమలు చేయలేదన్నారు. ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని 560 జీవో ఉన్నప్పటికీ అమలు కావడం లేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన ఈ జీవోను సవరించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా జీవో ఇవ్వవలసిన అవసరం ఉందన్నారు. కల్లు గీత వృత్తిలో ప్రమాదాలు విపరీతంగా జరుగుతున్నందున సభ్యులందరికీ గీతన్న బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

### సుప్రజ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభ సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంతటి విజయ్ ఫంక్షన్ హాల్ (వర్ధిల్లి బుచ్చి రాములు నగర్ లో) హైదరాబాద్ కు చెందిన సుప్రజ హాస్పిటల్ ఎండి శిగ విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభలకు హాజరైన ప్రతినిధులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. ముగ్గురు డాక్టర్లు వచ్చిన ప్రతినిధుల ఆరోగ్యాన్ని పరిశీలించి, తగిన టెస్టులు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

అంతకుముందు కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభల ప్రారంభ సూచికంగా కల్లుగీత కార్మిక సంఘం జెండాను సీనియర్ నాయకులు పామన గుండ్ల అచ్చాలు ఆవిష్కరించారు. అమరవీరుల స్థూపానికి గీత సంగం సీనియర్ నాయకులు అబ్బ గాని బిక్షం పూలమాల వేసి నివాళి అర్పించారు. కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రమణ, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ బాలగాని జయరాములు, ఎస్ రమేష్ కుమార్, మడ్డి అంజిబాబు, బుర్ర స్వప్న అధ్యక్ష వర్గంగా వ్యవ్య రించారు. సంతాప తీర్మానాన్ని కల్లుగీతకార్మిక సంఘం రాష్ట్ర నాయకులు చౌగాని సీతారాములు ప్రవేశపెట్టారు. ఈ మహాసభలో కౌడిన్య అమెరికన్ ఆఫ్ నార్త్ ఇండియా అసోసియేషన్ చైర్మన్ నాతి శ్రీనివాస్ గౌడ్, మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి లెల్లెల్ల బాలకృష్ణ, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు, జిఎంపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్,బ్యాండు, వాయిద్య కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు శాంత కుమార్ పాల్గొని సౌహార్ధ సందేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు గౌని వెంకన్న, బాలే వెంకట మల్లయ్య, బూడిద గోపి, ఉషా గాని వెంకట నరసయ్య, ఎల్గూరి గోవింద్,బండ కింది అరుణ్, గాలి అంజయ్య, బైరు నరేందర్, చింతల మల్లేష్, భీమ గాని అంజయ్య, కక్కిరేణి సత్యనారాయణ, మడ్డి అంజిబాబు, ఉయ్యాల నగేష్, గుణగంటి కృష్ణ, బత్తుల జనార్ధన్, బోడ పట్ల జయమ్మ, మద్దెల జ్యోతి, జెర్రిపోతుల కృష్ణ, నోముల వెంకన్న, సాయికుమార్, బట్టిపల్లి నాగ మల్లయ్య, గుండ గాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లారీ యజమానులకు సహకరించండి




– నూతన డిఎస్పీ ని కలిసిన కోదాడ లారీ అసోసియేషన్ నాయకులు

కోదాడ ప్రతినిధి, నవంబర్ 29 (సూర్యసేన) : లారీ యజమానులకు సహకరించాలని కోరుతూ కోదాడకు నూతనంగా వచ్చిన డీఎస్పీ శ్రీనివాసరెడ్డిని శనివారం పలువురు లారీ అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువా, పూల బోకేతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. రోజురోజుకు పెరుగుతున్న పన్నులతో రవాణా రంగం మోయలేని భారంగా మారిందని దీనికి తోడు పోలీస్ చలానాలతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని వారి దృష్టికి తీసుకువెళ్లారు. చట్టపరంగా లారీ యజమానులకు ఎటువంటి నష్టం జరగకుండా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్, సిగ్నల్ లైట్స్, ఎక్కడపడితే అక్కడ లారీలు పార్కింగ్ చేయకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు, కోదాడ అసోసియేషన్ అధ్యక్షులు తూనం కృష్ణ, సెక్రటరీ యలమందల నరసయ్య, మాజీ అధ్యక్షులు కనగల నాగేశ్వరరావు, రఫీ, కాశయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వెండి ధరల్లో రాకెట్ స్పీడ్.. బంగారం మాత్రం కాస్త చల్లబడింది!



**ముంబై, నవంబర్, 29 (సూర్యసేన ప్రతినిధి):** హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో వెండి ధరలు ఒక్కసారిగా ఆకాశమే ఎక్కేశాయి. కేజీ వెండి ఒక్క రోజులోనే రూ.4,000 పెరిగి రూ.1,80,000కు చేరుకుంది. ఇది కేవలం ఒక రోజు పెరుగుదల కాదు, మూడే రోజుల్లో మొత్తం రూ.9,000 ఎగబాకడం ట్రేడర్లను ఆశ్చర్యానికి గురిచేసింది. పెగ్గింగ్, పెట్టుబడి డిమాండ్, అంతర్జాతీయ మార్కెట్ ధోరణులు ఈ ఒక్క రోజు ర్యాలీకి ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. వెండి ఇండస్ట్రియల్ మెటల్ కావడంతో ఎలక్ట్రానిక్స్, సోలార్ పరిశ్రమల నుంచి వస్తున్న భారీ డిమాండ్ ధరలను పైకి నెట్టుతోంది. అదే సమయంలో సేఫ్ హెవెన్ ఆస్తిగా కూడా వెండి పరుగులు పెడుతోంది. గత కొద్ది రోజులుగా డాలర్ బలహీనంగా ఉ ఒడటం, ఇతర కరెన్సీల్లో బలపడుతున్న కొనుగోళ్లు కూడా ఈ రికార్డు ధరలకు బలమైన బూస్ట్ ఇస్తున్నాయి. దీపావళి తర్వాత కూడా వెండి ఈ వేగాన్ని కొనసాగిస్తుందని ట్రేడర్లు అంచనా వేస్తున్నారు. మరోవైపు బంగారం మాత్రం కాస్త ఊరట నిచ్చింది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.160 తగ్గి రూ.1,27,750కు చేరింది. అలాగే 22 క్యారెట్ 10 గ్రాముల పసిడి రూ.150 పడిపోయి రూ.1,17,100 వద్ద స్థిరపడింది. అంతర్జాతీయంగా బంగారం ధరల్లో వచ్చిన స్వల్ప క్షీణత, డాలర్ బలోపేతం ఈ తగ్గుదలకు ముఖ్య కారణంగా కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ బంగారం, వెండి ధరలు దాదాపు ఒకే స్థాయిలోనే ఉన్నాయి. వివాహ సీజన్ సమీపిస్తుండటంతో వెండి ఆభరణాలకు గిరాకీ పెరిగే అవకాశం ఉండగా, బంగారం కొనుగోళ్లు కొంచెం ఆచితూచి అడుగులు వేస్తున్నట్టు కనిపిస్తోంది. మార్కెట్ ఇప్పుడు తదుపరి ఒక్క రోజు ఏ దిశగా పయనిస్తుందా అన్నదానిపైనే అందరి దృష్టి పడింది. కేజీ వెండి ఒక్క రోజులోనే రూ.4,000 పెరిగి రూ.1,80,000కు చేరుకుంది. ఇది కేవలం ఒక రోజు పెరుగుదల కాదు, మూడే రోజుల్లో మొత్తం రూ.9,000 ఎగబాకడం ట్రేడర్లను ఆశ్చర్యానికి గురిచేసింది. పెగ్గింగ్, పెట్టుబడి డిమాండ్, అంతర్జాతీయ మార్కెట్ ధోరణులు ఈ ఒక్క రోజు ర్యాలీకి ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి.

# ఆర్‌బీఐ కీలక రేట్లను 5.25 శాతానికి తగ్గించే అవకాశం




**ముంబై, నవంబర్, 29 (సూర్యసేన ప్రతినిధి):** వచ్చే నెలలో జరగబోయే భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) ఎంపీసీ సమావేశంలో కీలక వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తుందని, తద్వారా రెపో రేటు 5.25 శాతానికి చేరుస్తుందని రాయిటర్స్ ఆర్థికవేత్తలు తెలిపారు. 2026 వరకు ఈ రేటు ఇదే స్థాయిలో కొనసాగుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఆహార పదార్థాల ధరలు గణనీయంగా తగ్గడం, కేంద్రం తెచ్చిన పన్ను రేట్ల తగ్గింపు వంటి అంశాల కారణంగా అక్టోబర్ నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం రికార్డు స్థాయిలో 0.25 శాతానికి చేరింది. భారత కరెన్సీ రూపాయిపై ఒత్తిళ్లు ఉన్నప్పటికీ, వినియోగం పెరిగేందుకు ఆర్‌బీఐ చర్యలు తీసుకోవచ్చని ఆర్థికవేత్తలు వెల్లడించారు. గతవారం అమెరికా డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ. 89.49 డాలర్ల రికార్డు స్థాయికి పతనమైంది. ఈ పరిణామాలు ఆర్‌బీఐ రేట్ల కోతకు కారణాలుగా మారవచ్చు. రాయిటర్స్ ఆర్థికవేత్తాల్లో దాదాపు 80 శాతం(80 మందిలో 62 మంద్) మంది ఆర్‌బీఐ రెపో రేటును 5.25 శాతానికి తగ్గిస్తుందని అంచనా వేశారు. మిగిలిన 18 మంది యథాతథంగా ఉండవచ్చని చెప్పారు. వచ్చే ఏడాది చివరి వరకు కనీసం ఈ స్థాయిలో రేట్లు ఉ ఒటాయని చాలామంది ఆర్థికవేత్తలు భావిస్తున్నారు. మరోవైపు, పదే పదే వాణిజ్య చర్చలు జరుగుతున్నప్పటికీ, భారతీయ వస్తువులపై 50 శాతం అమెరికా దిగుమతి సుంకం కొనసాగుతూనే ఉంది. ఇది ప్రైవేట్ పెట్టుబడులకు ప్రతిబంధకంగా మారింది. దీనివల్ల విదేశీ పెట్టుబడిదారులు సైతం ఈ ఏడాది భారతీయ ఈక్విటీల నుంచి దాదాపు 17 బిలియన్ డాలర్ల(రూ. 1.52 లక్షల కోట్ల)ను ఉపసంహరించుకున్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం ఎప్పుడు జరుగుతుందో స్పష్టంగా తెలియదని కెనరా బ్యాంక్ చీఫ్ ఎకనమిస్ట్ మాధవన్ కుట్టి చెప్పారు. వచ్చే ఏడాది ప్రథమార్థం వరకు రెపో రేటు 5.25 శాతం వద్దే ఉండోచ్చని ఆయన పేర్కొన్నారు.


# కాంట్రాక్టు కంటే రెగ్యులర్ ఉద్యోగులకు ప్రాధాన్యత ఇవ్వాలి




**ముంబై, నవంబర్, 29 (సూర్యసేన ప్రతినిధి):** ఇటీవల కేంద్రం అమల్లోకి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ నేపథ్యంలో కాంట్రాక్టు నియామకాల కంటే రెగ్యులర్ ఉపాధికి ప్రాధాన్యత ఇవ్వాలని బ్యాంకు సంఘాలు ప్రభుత్వాన్ని కోరినట్టు జాతీయ మీడియా పేర్కొంది. ఉద్యోగుల సంక్షేమం, దీర్ఘకాలిక సామాజిక భద్రతకు, ముఖ్యంగా బ్యాంకింగ్ రంగంలోకి ప్రవేశించే యువ ఉద్యోగులకు శాశ్వత ఉద్యోగాలు అవసరమని బ్యాంకు యూనియన్లు పేర్కొన్నాయి. పీటీఐ ప్రకారం, యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) ప్రతినిధులు ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజును కలిసి బ్యాంకు సిబ్బందిని ప్రభావితం చేసే అనేక పెండింగ్ సమస్యలను లేవనెత్తారు. వీటిలో ఐదు రోజుల బ్యాంకింగ్, వర్క్‌మ్యాన్ మరియు ఆఫీసర్ డైరెక్టర్ల నియామకాలు, క్లరికల్ సిబ్బంది, సబ్‌స్టాఫ్, భద్రతా సిబ్బంది నియామకాలను వేగవంతం చేయాల్సిన అవసరం వంటి దీర్ఘకాలిక డిమాండ్లు ఉన్నాయి. ప్రధానంగా పెన్షన్ అప్‌డేషన్ కోసం కూడా యూనియన్లు ఒత్తిడి చేశాయి. ఈ సమస్య ఎప్పటినుంచో ఉన్న క్లిష్టమైన పరిష్కారం కాని విషయంగా యూనియన్లు చెబుతున్నాయి. మన దేశంలో యువతకు రెగ్యులర్, శాశ్వత ఉద్యోగాలు అవసరమని, కాబట్టి కార్మిక చట్టాలు కాంట్రాక్టు ఉద్యోగాలను ప్రోత్సహించడానికి బదులుగా శాశ్వత/రెగ్యులర్ నియామకాలను ప్రోత్సహించాలని యూఎఫ్‌బీయూ తన ప్రకటనలో తెలిపింది.

ప్రస్తుత కార్మిక చట్టాల కింద కొన్ని విధానాలను సరళీకృతం చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ, అటువంటి చర్యలు ఇప్పటికే ఉన్న కార్మిక హక్కులను బలహీనపరచకూడదని యూఎఫ్‌బీయూ అభిప్రాయపడింది. కాగా, 29 కార్మిక చట్టాలను ఏకీకృతం చేస్తూ ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన నాలుగు కార్మిక కోడ్‌లను అమలు చేయడానికి నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత, ఉద్యోగ భద్రత, సామాజిక రక్షణలపై వీటి ప్రభావం గురించి కార్మిక సంఘాలు ఆందోళన చెందుతున్నాయి.


# సగం ధరకే లభిస్తున్న యాపిల్ మ్యాక్‌బుక్ ఎయిర్ ఎం4



**ముంబై, నవంబర్, 29 (సూర్యసేన ప్రతినిధి):** యాపిల్ మ్యాక్‌బుక్ కొనాలనుకుంటున్నారా? అయితే ఈ శుభవార్త మీకోసమే.. బ్లాక్ ఫ్రైడే సందర్భంగా ఇప్పటికే పలు ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు, రిటైల్ స్టోర్లు ఆఫర్లు ప్రకటించాయి. ఈ క్రమంలోనే టాటా యాజమాన్యంలోని క్రోమా స్టోర్ బ్లాక్ ఫ్రైడ్ ఆఫర్లో భాగంగా యాపిల్‌కు చెందిన మ్యాక్‌బుక్ ఎయిర్ ఎం4ను ఏకంగా సగం ధరకే విక్రయిస్తోంది. ప్రస్తుతం 13 అంగుళాల ఈ మ్యాక్‌బుక్ ఎయిర్ ఎం4 ధర రూ. 99,900 ఉండగా, డిస్కౌంట్లు, ఎక్స్ఛేంజ్ ప్రయోజనాలతో కలిపి ఇప్పుడు రూ .55,911కే లభిస్తుంది. క్రోమా అసలు ధర కంటే చాలా తక్కువగా స్టూడెంట్, టీచర్ ఆఫర్ కింద రూ. 88,911కి అందిస్తున్నది. దీనికి అదనంగా రూ. 10,000 క్యాష్‌బ్యాక్ ఆఫర్ ఇస్తున్నది. దీనివల్ల ధర మరింత తగ్గుతుంది. ఇక, మీ వద్ద పాత ల్యాప్‌టాప్ లేదా పీసీని ఎక్స్ఛేంజ్ కింద ఇస్తే ధర మరో రూ. 10 వేల ఎక్స్ఛేంజ్ బోనస్‌తో పాటు ఎక్స్ఛేంజ్ వాల్యూ కింద మరో రూ. 13,000 తగ్గింపు పొందవచ్చు. ఈ ఆఫర్‌లన్నీ కలిపితే, మ్యాక్‌బుక్ ఎయిర్ ఎం4 ధర రూ. 55,911కి చేరుకుంటుంది.

ఇది దేశంలోనే మ్యాక్‌బుక్ ఎయిర్ ఎం4 ఇప్పటివరకు అందుబాటులో ఉన్న అత్యల్ప ధరలలో ఒకటి. ఈ ల్యాప్‌టాప్ యాపిల్ ఉత్పత్తుల్లోనే అత్యంత సన్నని, తేలికైన అల్యూమినియం బాడీతో లభిస్తున్నది. 13.6 అంగుళాల డిస్‌ప్లే, రోజువారీ పని, మల్టీ టాస్కింగ్, సృజనాత్మక పనులను సులభంగా నిర్వహించే ఎం4 చిప్‌తో ఇది లభిస్తుంది. దీని బ్యాటరీ లైఫ్ పూర్తి ఒకర్ రోజంతా పనిచేయగలదు. దీనికి అదనంగా రూ. 10,000 క్యాష్‌బ్యాక్ ఆఫర్ ఇస్తున్నది. దీనివల్ల ధర మరింత తగ్గుతుంది. ఇక, మీ వద్ద పాత ల్యాప్‌టాప్ లేదా పీసీని ఎక్స్ఛేంజ్ కింద ఇస్తే ధర మరో రూ. 10 వేల ఎక్స్ఛేంజ్ బోనస్‌తో పాటు ఎక్స్ఛేంజ్ వాల్యూ కింద మరో రూ. 13,000 తగ్గింపు పొందవచ్చు. ఈ ఆఫర్‌లన్నీ కలిపితే, మ్యాక్‌బుక్ ఎయిర్ ఎం4 ధర రూ. 55,911కి చేరుకుంటుంది. ఒక మంచి ల్యాప్‌టాప్, అది కూడా యాపిల్ ఉత్పత్తిని కొనసాలనుకునేవారు, ప్రస్తుతం ఉన్న డివైజ్ నుంచి అప్‌గ్రేడ్ చేసుకోవాలని భావించే వారికి ఇది సరైన సమయం. క్రోమా నుంచి ఈ బ్లాక్ ఫ్రైడే డీల్ ద్వారా కొనేయొచ్చు.

# రూ. 1,000 కోట్లతో స్కైరూట్ ఏరోస్పేస్ విస్తరణ




**ముంబై, నవంబర్, 29 (సూర్యసేన ప్రతినిధి):** అంతరిక్ష సేవల రంగానికి చెందిన అంకుర సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్ తన కార్యకలాపాలను బహుముఖంగా విస్తరించనుంది. ఇందుకు రూ.1,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమవుతోంది. స్కైరూట్ వ్యవస్థాపకులైన పవన్ కుమార్, నాగభరత్ ఈ విషయాలు వెల్లడించారు. హైదరాబాద్ శివారులో స్కైరూట్ ఏరోస్పేస్ ఇన్ఫినిటీ క్యాంపస్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం ప్రారంభించారు. ఈ సంస్థ రూపొందించిన విక్రమ్-1 రాకెట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ విక్రమ్-1, మనదేశంలో ప్రైవేటు రంగ సంస్థ రూపొందించిన తొలి అర్బిటల్ రాకెట్ అని అన్నారు. ఒక అంకుర సంస్థ రాకెట్‌ను నిర్మించటం కూడా ఇదే మొదటిసారి అని తెలిపారు. ఈ రాకెట్‌ను రెండు నెలల్లో ప్రయోగించనున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అంతరిక్ష సేవల్లో ప్రైవేటు రంగానికి భాగస్వామ్యం కల్పించినందువల్ల తమకు ఈ అవకాశం లభించిందని నాగ భరత్ అన్నారు. స్కైరూట్ ఏరోస్పేస్ ఇప్పటి వరకూ వెయ్యి మంది టెక్ నిపుణులకు ఉద్యోగాలు కల్పించినట్లు వెల్లడించారు. విక్రమ్-1 రాకెట్‌తో ఒకేసారి ఒకటి కంటే ఎక్కువ ఉపగ్రహాలను ప్రయోగించవచ్చు. దీన్ని పూర్తిగా కార్బన్ ఫైబర్‌తో రూపొందించారు. అందువల్ల రాకెట్ తక్కువ బరువుతో ఎంతో బలమైనదిగా రూపుదిద్దుకుంది. దీన్లో 3డీ ముద్రిత ఇంజిన్లను వినియోగించారు. స్కైరూట్ ఇన్ఫినిటీ క్యాంపస్ దేశంలోనే అతిపెద్ద ప్రైవేటు రాకెట్ తయారీ కేంద్రం కావటం ప్రత్యేకత. ఇది 2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. ఇక్కడ నెలకు ఒక రాకెట్‌ను తయారు చేయవచ్చు.

# రికార్డుల ఊపిరి.. నిఫ్టీ కొత్త శిఖరం సాధించింది




**ముంబై, నవంబర్, 29 (సూర్యసేన ప్రతినిధి):** భారత స్టాక్ మార్కెట్ మళ్లీ ఒక్కసారిగా ఆకాశాన్నంటుతోంది. నేడు నిఫ్టీ 50 ఇండెక్స్ ఆల్-టైమ్ గరిష్ఠాన్ని తాకుతూ 26,295.55 వద్ద కొత్త రికార్డు నమోదు చేసింది. ఇది గతంలో 2024 సెప్టెంబర్ 27న సాధించిన 26,277 స్థాయిని సునాయాసంగా దాటేసింది. పెట్టుబడిదారుల్లో ఆశావాదం నిండిపోయింది. ఉదయం 9:40 నిమిషాల సమయానికి సెన్సెక్స్ 189 పాయింట్లు లాభంతో 85,799 వద్ద దృఢంగా నిలిచింది. అదే సమయంలో నిఫ్టీ 52 పాయింట్లు ఎగసి 26,251 స్థాయిలో ట్రేడవుతోంది. రెండు ప్రధాన సూచీలూ గ్రీన్ జోన్‌లోనే కదులుతూ మార్కెట్ సెంటిమెంట్‌ను బూస్ట్ చేస్తున్నాయి. విస్తృత మార్కెట్ కూడా బుల్లిష్ మూడ్‌లోనే ఉంది. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.16 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.07 శాతం పెరిగాయి. మిడ్ మరియు స్మాల్ క్యాప్ స్టాక్స్‌లోనూ కొనుగోళ్ల జోరు స్పష్టంగా కనిపిస్తోంది.

# దేశవ్యాప్తంగా నెట్‌వర్క్‌ను విస్తరించిన ఆల్‌కార్గో లాజిస్టిక్స్



**ముంబై, నవంబర్, 29 (సూర్యసేన ప్రతినిధి):** సంస్థ పునర్వ్యవస్థీకరణ ప్రణాళిక ఆమోదం పొందిన తర్వాత.. దేశీయ సరఫరా గొలుసు, ఎక్స్‌ప్రెస్ డిస్ట్రిబ్యూషన్, కన్సల్టేటివ్ లాజిస్టిక్స్ వ్యాపారాలను నిర్వహిస్తున్న ఆల్‌కార్గో లాజిస్టిక్స్ లిమిటెడ్, నేడు తన కార్యకలాపాల నెట్‌వర్క్‌లో భారీ మార్పులను ప్రకటించింది. ఇందులో భాగంగా తన ట్రాన్స్‌షిప్‌మెంట్ కేంద్రాలను పునఃవర్గీకరించడంతో పాటు, నెట్‌వర్క్‌ను విస్తరించింది. కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచడం, ప్రక్రియలను సరళీకృతం చేయడం, భవిష్యత్తు అవసరాలకు తగిన లాజిస్టిక్స్ పర్యావరణ వ్యవస్థను నిర్మించే నిరంతర ప్రయత్నాలలో భాగంగా ఈ అభివృద్ధి జరిగింది. ఈ చొరవలో భాగంగా, ఆల్‌కార్గో లాజిస్టిక్స్ దేశవ్యాప్తంగా తన నెట్‌వర్క్‌ను 21 కేంద్రాల నుండి 71 కేంద్రాలకు విస్తరించింది, పునర్వ్యవస్థీకరించింది. మెరుగైన, మరింత వ్యవస్థీకృతమైన ఈ నెట్‌వర్క్ భారతదేశంలోని దాదాపు 100 శాతం జిడిపి భౌగోళిక ప్రాంతాలను కవర్ చేస్తుంది. ఉత్తర, దక్షిణ, తూర్పు, పశ్చిమ ప్రాంతాల అంతటా మెరుగైన ప్రాంతీయ కనెక్టివిటీని, వేగవంతమైన టర్న్ అరౌండ్ సమయాన్ని, స్థిరమైన సేవా విశ్వసనీయతను అందించడానికి ఇది రూపొందించబడింది. కొత్తగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌షిప్‌మెంట్ కేంద్రాలను, వాటి రోజువారీ సరుకు రవాణా సామర్థ్యం ఆధారంగా ప్లాటినం, గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ అనే నాలుగు విభిన్న వర్గాలుగా వర్గీకరించారు. ఇందులో 'ప్లాటినం' అత్యధిక సామర్థ్యాన్ని సూచిస్తుంది. ఈ వర్గీకరణ మరింత స్పష్టమైన కార్యాచరణను, ఆప్టిమైజ్ చేసిన ప్రణాళికను, మెరుగైన సరుకు రవాణాను తెస్తుంది. ఇది నెట్‌వర్క్ పనితీరును మరింత కచ్చితంగా అంచనా వేయడానికి, బలోపేతం చేయడానికి వీలు కల్పిస్తుంది.

# కొరియన్ భాషలో కూడా నటించాలనుందట..!

## హాట్ టాపిక్‌గా రష్మిక మందన్నా కామెంట్స్



బాలీవుడ్ నటుడు ఆయుష్మాన్ ఖురానా, రష్మిక మందన్నా కాంబోలో వచ్చిన చిత్రం థామా. హార్రర్ సినిమాటిక్ యూనివర్స్‌లో మ్యాడ్ డాక్ ఫిలిమ్స్ తెరకెక్కించిన ఈ మూవీ అక్టోబర్ 21న విడుదలై బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపించింది. మరోవైపు ఇటీవలే తెలుగులో ది గర్ల్‌ఫ్రెండ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాగా మంచి టాక్‌తో స్ట్రీమింగ్ అవుతోంది. బ్యాక్ టు బ్యాక్ సక్సెస్‌లతో ఫుల్ జోష్ మీదున్న రష్మిక ఓ ఆసక్తికర విషయాన్ని అభిమానులు, ఫాలోవర్లతో షేర్ చేసుకుంది. తన ఫిల్మోగ్రఫీలో భిన్నమైన సినిమాలుండేలా ప్లాన్ చేసుకునే రష్మిక కొరియన్ సినిమా చేయడంపై అడిగిన ప్రశ్నకు స్పందించింది. అవును.. కొరియన్ డ్రామా చేయాలనుకుంటున్నా. అవి చాలా ఫన్‌గా ఉంటాయి. కానీ వాళ్లు (మేకర్స్) నాకు ఏం ఇస్తున్నారనే దానిపై కూడా ఇది ఆధారపడి ఉంటుంది. ఎందుకంటే నేను స్క్రీన్‌పై ఏం చేయగలనో మీకు తెలుసు..

కథ నాకు సెట్ అవుతుందనిపిస్తే కొరియన్ ప్రాజెక్ట్ చేసేందుకు రెడీనంటూ చెప్పుకొచ్చింది. నాకు కొరియన్ సినిమాలపై ప్రేమ కోవిడ్‌టైంలోనే మొదలైంది. కోవిడ్ సమయంలో నా చేతిలో చాలా టైం ఉంది కాబట్టి కొరియన్ డ్రామాల గురించి ఆలోచించడం మొదలుపెట్టాను. ప్రతీ కొరియన్ డ్రామా 16 ఎపిసోడ్స్‌గా ఉంటుంది. అంటే మీరు ఒక కొరియన్ ప్రాజెక్ట్‌ను స్క్రీన్‌పై చూడాలంటే రోజులో 16 గంటలు కేటాయించవచ్చన్నది రష్మిక మందన్నా. ఈ కామెంట్స్‌తో ఇక రాబోయే కాలంలో కొరియన్ సినిమాలు కూడా చేసినా ఆశ్చర్యపోనవసరం లేదని రష్మిక హింట్ ఇచ్చేస్తుంది.

# చాలా కాలం తర్వాత అసలైన రామ్ చరణ్‌ను చూశా



సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తనదైన శైలిలో స్పందిస్తూ తరచూ వార్తల్లో నిలుస్తుంటారు. తాజాగా ఆయన మెగా పవర్ స్టార్ రామ్ చరణ్‌పైనా, యువ దర్శకుడు బుచ్చిబాబుపైనా ప్రశంసల వర్షం కురిపించారు. రామ్ చరణ్ కథానాయకుడిగా నటిస్తున్న 'పెద్ది' చిత్రం నుంచి విడుదలైన 'చికిరి చికిరి' పాట సృష్టించిన సంచలనంపై వర్మ స్పందించారు. ఈ పాటలో చరణ్ నటనను, అతన్ని చూపించిన విధానాన్ని మెచ్చుకుంటూ తనఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. "సినిమాలోని ప్రతి కళారూపం, ప్రతి విభాగం అసలు ఉద్దేశ్యం హీరోను మెరుగుపరచడమేచాలా కాలం తర్వాత రామ్ చరణ్‌ను తన అసలైన, సహజమైన, అద్భుతమైన రూపంలో చూశాను. 'చికిరి చికిరి' పాటలో చరణ్ ప్రదర్శించిన నటన, ఆవేశం, ఎనర్జీ నేను ఈ మధ్య కాలంలో చూసిన అత్యుత్తమ ప్రదర్శన" అని రామ్ గోపాల్ వర్మ కొనియాడారు. అంతేకాకుండా, దర్శకుడు బుచ్చిబాబును ఉద్దేశించి వర్మ ప్రత్యేకంగా ప్రశంసించారు. "ఒక స్టార్ తన చుట్టూ అతి తళుకుబెళుకుల మధ్య కాదు, సహజత్వంతో ఉన్నప్పుడే అత్యంత ప్రకాశవంతంగా కనిపిస్తాడు. నువ్వు ఆ విషయాన్ని అద్భుతంగా అర్థం చేసుకున్నావు.

భారీ సెట్స్, వందల మంది డ్యాన్సర్లు లేకుండా, అసలు దృష్టి మొత్తం హీరోపైనే నిలిపావు" అంటూ బుచ్చిబాబు దర్శకత్వ ప్రతిభను మెచ్చుకున్నారు. బుచ్చిబాబు దర్శకత్వంలో రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న 'పెద్ది' సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నా యి. ఇటీవల ఏఆర్ రెహమాన్ సంగీత సారథ్యంలో విడుదలైన 'చికిరి చికిరి' పాట దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. విడుదలైన కొన్ని గంటల్లోనే లక్షల వ్యూస్‌తో ట్రెండింగ్‌లోకి చేరి రామ్ చరణ్ పాన్-ఇండియా క్రేజ్‌ను మరింత పెంచింది. ఈ నేపథ్యంలో రామ్ గోపాల్ వర్మ చేసినఈ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతూ సినిమాపై అంచనాలను రెట్టింపు చేస్తున్నాయి.

# శరీరాకృతి ఎప్పుడూ ఒకేలా ఉండదు..



మహిళలశరీరాకృతి ఎప్పుడూ ఒకేలాఉండదని,ఐదేళ్లకు ఓసారి మార్పులు జరుగుతుంటాయని ప్రముఖ నటి తమన్నా భాటియా పేర్కొన్నారు. ఎల్లప్పుడూ ఒకే శరీరాకృతితో కనిపించలేమని ఆమె వివరించారు. బరువు తగ్గేందుకు ఇంజెక్షన్లు వాడుతున్నారంటూ తనపై జరుగుతున్న ప్రచారాన్ని ఖండిస్తూ తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. పదిహేనేళ్ల వయసు నుంచే తాను నటిస్తున్నానని తెలిపారు. అప్పుడు ఎలా ఉన్నానో ఇప్పటికీ అలాగే ఉన్నానని తాను భావిస్తున్నట్లు చెప్పారు. అయితే, సినిమాల్లోని పాత్రల కోసం ఒక్కోసారి బరువు పెరగడం, మరోసారి తగ్గడం చేయాల్సి వస్తుందని తమన్నా వివరించారు. చిన్న వయసులోనే సినిమాల్లోకి వచ్చానని, కెమెరాతో తన ప్రయాణం సాగుతోందని చెప్పారు. ఇందులో దాచిపెట్టడానికి ఏమీలేదన్నారు. చిరంజీవి సినిమాలో ఐటెం సాంగ్..!: ఇటీవల కాలంలో తమన్నా స్పెషల్ సాంగ్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా మారారు. ఆమె నటించిన 'కావాలయ్య', 'డా డా డాస్' వంటి పాటలు షేక్ చేశాయి. ఇప్పుడు అదే జోరుతో చిరంజీవి సినిమాలో కూడా మాస్ ఆడియన్స్‌కు అదిరిపోయే కిక్ ఇవ్వడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. చిరంజీవి లేటెస్ట్ మూవీ 'మన శంకర వరప్రసాద్ గారు'లో స్పెషల్ సాంగ్ ఉండనుందని, అందులో మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా మెగాస్టార్‌తో కలిసి స్టెప్పులేయనున్నారని సమాచారం.

# "ది రాజా సాబ్" ఫస్ట్ సింగిల్‌పై క్లారిటీ ఇచ్చిన నిర్మాత..




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్న హారర్-కామెడీ "ది రాజా సాబ్" చిత్రం పై అంచనాలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఈ సినిమా నుండి ఫస్ట్ సింగిల్ ఎప్పుడు వస్తుందన్న దానిపై అభిమానుల మధ్య పెద్ద చర్చ జరుగుతోంది. దీనిపై చివరికి నిర్మాత ఎస్‌కేఎన్ స్పందించి క్లారిటీ ఇచ్చారు. ఎస్‌కేఎన్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఫస్ట్ సింగిల్ విడుదలలో ఆలస్యం రావడానికి కారణం ఉత్తర భారత, తెలుగు మార్కెటింగ్ టీమ్‌ల మధ్య చర్చలు అని చెప్పారు. మొదటగా 'రెబెల్ సాబ్'అనే ఎనర్జీటిక్ సాంగ్‌ను ముందుగా విడుదల చేయాలని అనుకున్నా, ఉత్తర భారత పంపిణీదారులు మాత్రం ముందుగా మెలోడి సాంగ్ రిలీజ్ చేయాలని సూచించారని తెలిపారు. ఈ భిన్నాభిప్రాయాల వల్లే చిన్న ఆలస్యం జరిగిందని అన్నారు. దక్షిణ భారత మార్కెట్లో సాధారణంగా లిరికల్ వీడియోలు మాత్రమే రిలీజ్ చేసి, పూర్తి సాంగ్ వీడియోలను థియేటర్స్‌లో చూపిస్తారని, కానీ ఉత్తర భారత మార్కెట్లో మాత్రం పూర్తి వీడియో సాంగ్స్ ముందుగానే విడుదల చేస్తారని ఎస్‌కేఎన్ వివరించారు. ఇందుకే ఆలస్యం జరిగుతుందని తెలియజేశారు. "ది రాజా సాబ్"లో ఐటెమ్ సాంగ్ ఉండదని, అయితే ఒక పాపులర్ హిందీ సాంగ్‌ను రీమిక్స్ వెర్షన్‌గా తీస్తున్నామని నిర్మాత తెలిపారు. ప్రతి సాంగ్ రిలీజ్ మధ్య 10-14 రోజుల గ్యాప్ ఇస్తారని, ఇలా చేయడం వల్ల ప్రేక్షకులు ప్రతి సాంగ్‌ను మంచి మ్యూజిక్ అనుభవంతో ఆస్వాదించగలరని చెప్పారు.

ఎస్‌కేఎన్ ప్రకారం, ఫస్ట్ సింగిల్ నవంబర్ మూడో లేదా నాలుగో వారంలో విడుదల కానుంది. ఆతర్వాత సినిమా ప్రమోషన్లు డిసెంబర్ చివరి వరకు కొనసాగుతా యి. ఈ క్రమంలో "ది రాజా సాబ్" ను 2026 జనవరి 9న, సంక్రాంతి సీజన్‌లో గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి టీమ్ సన్నాహాలు చేస్తోంది. మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్‌రిద్ధి కుమార్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. మొత్తానికి, "ది రాజా సాబ్" ఫస్ట్ సింగిల్‌పై ఉన్న ఆసక్తి మరింత పెరిగింది. నిర్మాత ఎస్‌కేఎన్ ఇచ్చిన తాజాఅప్‌డేట్‌తో అభిమానులు ఊరట చెందారు. మెలోడిసాంగ్ రూపంలో రాబోయేఈ ఫస్ట్ సింగిల్, ప్రభాస్ మ్యూజిక్ జర్నీకి కొత్త ఛాప్టర్‌గా నిలిచే అవకాశముంది.

# రష్మిక మూవీ గర్ల్‌ఫ్రెండ్ సక్సెస్ మీట్

## ముఖ్య అతిథిగా వస్తోన్న విజయ్




నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ప్రధాన పాత్రలో నటించిన సూపర్ హిట్ చిత్రం ది గర్ల్ ఫ్రెండ్ సినిమాకు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించగా.. దీక్షిత్ శెట్టి కథానాయకుడిగా నటించాడు. గీతా ఆర్ట్స్ ఈ చిత్రాన్ని నిర్మించింది. ఇటీవలే ప్రేక్షకుల ముందుకు మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. వీకెండ్‌తో కాకుండా వీక్ డేస్‌లో కూడా ఈ చిత్రానికి హౌస్ ఫుల్ బోర్డులు కనిపించాయి. అయితే ఈ సినిమా సాధించిన విజయం పట్ల చిత్రబృందం నవంబర్ 12న సక్సెస్ మీట్ నిర్వహించబోతుంది. ఈ సక్సెస్ మీట్‌కు ముఖ్య అతిథిగా స్టార్ నటుడు విజయ్ దేవరకొండ రాబోతున్నట్లు తెలుస్తుంది. దీంతో ఈ వేడుక మరింత గ్రాండ్‌గా ఉండబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఎంగేజ్‌మెంట్ తర్వాత రష్మిక, విజయ్ ఒకేసారి వేదిక మీద కనిపించబోతుండటంతో ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. గర్ల్ ఫ్రెండ్ సినిమా కథ విషయానికి వస్తే.. భూమా (రష్మిక మందన్న) పీజీ చేయడానికి హైదరాబాద్ లోని ఓ కాలేజ్ లో జాయిన్ అవుతుంది. అదే కాలేజ్ లో పీజీ చేయడానికి వచ్చిన విక్రమ్ (దీక్షిత్ శెట్టి) భుమాని చూసి ఇష్టపడతాడు. భూమా కూడా విక్రమ్‌ని ఇష్టపడుతుంది. విక్రమ్ కి జెలసీ, పోసిస్సివెన్స్ ఎ క్కువ. తనది పాత కాలం మనస్తత్వం. విక్రమ్ తో రోజులు గడుపు తున్నకొద్ది భూమాకి కొన్ని విషయాలు అర్ధమవుతూ వస్తుంటాయి. రిలేషన్షిప్ లో ఓ చిన్న బ్రేక్ కావాలని ఆడుతుంది. ఆ తర్వాత ఏం జరిగింది?విక్రమ్ ఎలా రియాక్ట్ అయ్యాడు? ఈ కథలో దుర్గా (అను ఇమ్మానుయేల్) పాత్ర ఏమిటి? చివరికి భూమా ఎలాంటి నిర్ణయం తీసుకుందనేది మిగతా కథ.

# ఫిక్షనల్ క్రైమ్ డ్రామా కాంత

మాలీవుడ్ స్టార్ దుల్కర్ సల్మాన్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ప్రాజెక్ట్ కాంత. సెల్వమణి సెల్వరాజ్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో వస్తోంది. రానా కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని నవంబర్ 14న విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది దుల్కర్ సల్మాన్ టీం. కాంతను ముందుగా లక్కీభాస్కర్‌తోపాటు షూట్ చేయాలనుకున్నాం. ఫస్ట్ లుక్ టెస్ట్ పూర్తి చేసినప్పుడు ఇద్దరు డైరెక్టర్లు అక్కడే ఉన్నారు. ఇద్దరు డైరెక్టర్ల టీమ్స్ కూడా రెండు లుక్స్‌లో ఉన్న కామన్ థింగ్‌ను కనుగొనేందుకు ప్రయత్నించాయి. కాంతలో 80స్ పీరియాడిక్ లుక్‌లో మారిపోవాల్సి ఉంటుంది. మీరు ఈ రెండు లుక్స్ కూడా సరిపోల్చుకోవచ్చు. కాంతలో క్లీన్ షేవ్ లుక్‌లో కనిపించాల్సి రావడంతో అది సాధ్యం కాలేదు. కాంత ప్రొడక్షన్స్ పనుల్లో ఆలస్యం కూడా దీనికి ఒక కారణమంటూ చెప్పుకొచ్చాడు దుల్కర్ సల్మాన్. ఇండియన్ యాక్టర్, సినిమాటిక్ సింగర్‌గా పాపులర్ అయిన ఎంకే త్యాగరాజ భగవతార్ ప్రయాణం స్ఫూర్తిగా సాగే ఫిక్షనల్ క్రైం డ్రామా అని అన్నాడు దుల్కర్ సల్మాన్. అంతేకాదు కాంత సాధారణ పీరియాడిక్ డ్రామా కాదని.. మోడ్రన్ సినిమా చూసిన అనుభూ తిని ఇస్తుందని చెప్పారు రానా, దుల్కర్ సల్మాన్. ఇప్పటికే కాంత మూవీ నుంచి చేసిన అమ్మాడివే సాంగ్, రేజ్ ఆఫ్ కాంత ట్రాక్ సినిమాలపై హైప్ క్రియేట్ చేస్తున్నాయి. కాంత సినిమాకు దుల్కర్ సల్మాన్‌తోపాటు టాలీవుడ్ యాక్టర్ రానా దగ్గుబాటి వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు.






EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **PALVAI JANAIAH,** PRINTED AT **R K ART PRINTERS,** H.NO. 1-9-277/23/B, VIDYANAGAR, NALLAKUNTA, HYDERABAD-500044, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 2-1-115/3/16/1, MAMILLAGADDA, SURYAPET-508213,NALGONDA DISTRICT, TELANGANA STATE. **EDITOR : PALVAI JANAIAH,**
**RNI. No: TELTEL/2023/85598,** CELL: 9951241048, EMAIL : srptsurya@gmail.com